ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 135

సోమవారం 1 డిసెంబర్ 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## తొలి వన్డేలో భారత్‌కు ఉత్కంఠ విజయం



07

## యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం

ఆదివారం ఆలయానికి రూ.48.99 లక్షల ఆదాయం



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. రద్దీ కారణంగా కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపాలు కోలాహలంగా దర్శనమిచ్చాయి.



## రైజింగ్ తెలంగాణకు మూడు సూత్రాలు

క్యూర్.. ప్యూర్.. రేర్..

### విజన్ డాక్యుమెంట్లో ఫ్యూచర్ తెలంగాణ ఆవిష్కారం

రాష్ట్రం ఇక మూడు కేటగిరీలు

క్యూర్ కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ

ప్యూర్: పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ

రేర్: రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ

తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

తర్వాత మీడియా సమావేశంలో వెల్లడి

**రోమింగ్ న్యూస్, హైదరాబాద్:** తెలంగాణ సమాగ్రాభివృద్ధికి సీఎం రేవంత్రెడ్డి ముందుచూపు, వ్యూహాత్మక ప్రణాళికతో పారదర్శక పాలసీలను ప్రకటించారు. తెలంగాణ ప్రాంతాన్ని మూడు కేటగిరీలుగా విభజిస్తూ రూపొందించిన అద్భుత లక్ష్యాలతో ముందుకు వెళుతున్నామని ఆయన ప్రకటించారు. తెలంగాణ ఫ్యూచర్ విజన్ డాక్యుమెంట్ 2047లో విజన్, స్ట్రాటజీ రెండు ప్రధాన అంశాలు. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలి. ఇందుకు కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలను తీసుకొస్తున్నాం. ఆదాయం

మిగతా 2 లో




## హైదరాబాద్‌కు ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ

ఉప్పల్ స్టేడియంలో 7 వర్సెస్ 7 ఎగ్జిబిషన్ ఫ్రెండ్లీ మ్యాచ్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జట్టుకు సీఎం రేవంత్ నాయకత్వం

విరాట్ కోహ్లి, శుభ్మన్ గిల్ సహా అనేకమంది క్రీడా ప్రముఖులు హాజరు



.. వివరాలు 2లో

## రెండో విడత నామినేషన్లు షురూ

### ముగిసిన తొలివిడత ఘట్టం.. పరిశీలన పూర్తి




అభ్యంతరాల స్వీకరణ నేడు

రెండో విడతలో 4,333 పంచాయతీలు, 38,350 వార్డులు

ఆగని ఏకగ్రీవాల పరంపర

తొలివిడతలో సర్పంచ్ స్థానాలకు 25,654.. వార్డులకు 82,276 నామినేషన్లు

గ్రామపం చాయతీ తొలివిడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఈ నామినేషన్లను స్వీకరిస్తారు. 3వ తేదీన ఈ నామినేషన్లను పరిశీలించనున్నారు. డిసెంబర్ 5వ తేదీన నామినేషన్ల ఉ పసంహరణ.. అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు.

2

## హిల్ట్ కుంభకోణంలో మీ పాత్ర ఎంత?

### మీ మౌనం రేవంత్ రెడ్డి అవినీతికి అంగీకారమా?

తెలంగాణ ప్రజల ఆస్తి కాంగ్రెస్ పాలకులకు ఏటీఎం

సమాధానం ఇవ్వకపోతే అవినీతిలో మీరూ భాగస్వాములే

రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ భారత దేశంలో అత్యంత భారీ కుంభకోణానికి తెరతీస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశా రు. రూ. 5లక్షల కోట్ల పైగా చేతులు మారే ఈ కుంభకోణంపై కాంగ్రెస్నేత రాహుల్ గాంధీ స్పందించని పక్షంలో ఆయనను కూడా అనుమానించాల్సి వస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.

02






## దిత్వా మరణ మృదంగం

తమిళనాడులో ముగ్గురు మృతి

56వేల హెక్టార్లలో పంట నష్టం

విమానాలు ఆలస్యం

శ్రీలంక నుంచి సురక్షితంగా 177 మంది భారతీయులు

శ్రీలంకలో ఎమర్జెన్సీ విధింపు

తమిళనాడులో దిత్వా ప్రభావానికి ముగ్గురు మరణించారు. 56,000 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రెవెన్యూ, విపత్తు నిర్వహణ మంత్రి కెకెఎస్ఆర్ రామచంద్రన్ ప్రకారం గోడ కూలిన వేర్వేరు ఘటనల్లో ట్యుటికోరిన్లో ఒకరు, తంజావూ రులో మరొకరు మరణించారు. మయిలదు తురైలో 20 ఏళ్ల యువకుడు విద్యుత్ షాక్తో మరణించాడు.

4

## నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

డిసెంబర్ 19 వరకు.. 15 రోజులపాటు భేటీలు

కేంద్రం ఎజెండాలో సంస్కరణలు.. సవరణ బిల్లులు

ఓటర్ల జాబితా సవరణపై పోరాటానికి విపక్షాలు రెడీ

లేబర్ కోడ్ను వ్యతిరేకంగా గళం వినిపించే అవకాశం

మరోసారి వాడీవేడీగా ఉభయసభల కార్యకలాపాలు



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 1 డిసెంబర్ 2025





# రెండో విడత నామినేషన్లు షురూ

**రెండో విడతలో 4,333 పంచాయతీలు, 38,350 వార్డులు**

**ఆగని ఏకగ్రీవాల పరంపర.. తొలివిడతలో సర్పంచ్ స్థానాలకు 25,654.. వార్డులకు 82,276 నామినేషన్లు**

**హైదరాబాద్ :** గ్రామపం చాయతీ తొలివిడత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రెండో దశ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. నేటి నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఈ నామినేషన్లను స్వీకరిస్తారు. 3వ తేదీన ఈ నామినేషన్లను పరిశీలించనున్నారు. డిసెంబర్ 5వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ.. అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 14వ తేదీన ఈ రెండో దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డులకు ఈ ఎన్నికలు నిర్వహిస్తారు. గురు, శుక్రవారాల్లో అంతంత మాత్రంగానే నామినేషన్లు దాఖలు కాగా... శనివారం మాత్రం భారీగానే నామినేషన్లు వేశారు. 4236 సర్పంచ్ స్థానాలకు 25654 నామినేషన్లు, 37440 వార్డు సభ్యులకు 82276 నామినేషన్లు దాఖలయ్యాయి. డిసెంబర్ 11న పోలింగ్ నిర్వహించి.. అదే రోజు ఫలితాలను ప్రకటిస్తారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి దశకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. పలుచోట్ల శనివారం అర్ధ రాత్రి వరకు కూడా ఈ ప్రక్రియ కొనసాగింది. ఇక మొదటి విడత నామినేషన్ల ఘట్టం ముగియడంతో రాష్ట్రంలో ంచాయతీ ఎన్నికల రెండో దశ దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మొదటి దశ నామినేషన్లను అదివారం పరిశీలించారు. డిసెంబర్ 11వ తేదీన రాష్ట్రంలో పంచాయతీ తొలి విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. మొదటి దశలో 31 జిల్లాల్లోని 189 మండ లాల పరిధిలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వారులకు పోలింగ్ జరగనుంది. మరోవైపు మూడో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 182 మండలాల్లోని 4,159 పంచాయతీలు, 36,452 వార్డుల్లో ఎన్నికలు జరగను న్నాయి. నవంబర్ 25వ తేదీ మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తం గా 12,728 1,12,242 మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహిం చనుంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహిం చనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుం ది. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరగనుంది.

**తొలి విడత పరిశీలన పూర్తి**

ఆదివారం మొదటి విడత నామినేషన్లను పరిశీలన పూర్తయింది. చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలు వెల్లడించారు. నేడు అప్పీళ్ల స్వీకరణ, 2వ తేదీన అప్పీళ్ల పరిష్కారం ఉంటుంది. డిసెంబర్ 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియనుంది. అదే రోజు పోటీ లో ఉన్న అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు.

**ఈనెల 11న పోలింగ్...**

మొదటి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు డిసెంబర్ 11వ తేదీన పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు మధ్యా హ్నం తర్వాత నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఉప సర్పం చి ఎన్నికను కూడా పూర్తి చేస్తారు.మరోవైపు ఆదివారం నుంచే రెండో విడత నామినేషన్ల ప్రక్రియ షురూ అయింది. ఈనెల 2 వరకు వీటిని స్వీకరిస్తారు. రెండో విడతలో 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 14వ తేదీన పోలింగ్ ఉండగా... అధే రోజు ఫలితాలను ప్రక టిస్తారు. ఇక చివరి విడత పోలింగ్ డిసెంబర్ 17వ తేదీ నిర్వహిస్తారు.

**కొనసాగుతున్న ఏకగ్రీవాలు...**

మరోవైపు చాలా గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అవుతున్నాయి. . వికారాబాద్ జిల్లాలో 18 పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఇందులో అత్యధి కంగా తాండూరు నియోజకవర్గంలో 10 పంచాయతీలు ఉండగా.... సీఎం రేవంత్రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడ కొడంగల్ నియోజకవర్గంలో 8 పంచాయతీలు ఉన్నాయి. ఇక ముఖ్యమంత్రి 'రేవంత్ రెడ్డి సొంత గ్రామమైనా కొండారెడ్డిపల్లిలో సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. అదే గ్రామానికి చెందిన మల్లేపాకుల వెంకట(అలియాస్ మోహన్) ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఆయన మావోయిస్టు పార్టీలో పని చేయగా... 2001లో లొంగిపోయారు. చాలారోజుల పాటు హెూంగార్డుగా విధులు నిర్వర్తించగా... తాజాగా సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవమయ్యారు. ఇయన సీఎం రేవంత్ రెడ్డికి చిన్ననా టి మిత్రుడు. వార్డు స్థానాలు కూడా ఏకగ్రీవమయ్యాయి.

**నిలిచిన ఇందిరమ్మ చీరల పంపిణీ...**

ఇక గ్రామపంచాయతీ ఎన్నికలకోడ్కారణంగా రాష్ట్రం లో ఇందిరమ్మ చీరల పంపిణీకి బ్రేక్ పడింది. నవంబర్ 19 నుంచి డిసెంబరు 9 వరకు గ్రామాల్లో చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్దేశించుకున్న సంగతి తెలిసిందే. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అర్హులైన మహిళలందరికీ చీరలను పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.o

# నేలకేసి బాది.. కాలితో తొక్కి..

**ఐదేళ్ల పాపపై స్కూల్ ఆయా దాడి**

**గొంతు పిసికి, చెంపలపై కొట్టి అమానుషం**

**బాలికకు తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు**

**హైదరాబాద్‌లోని షాపూర్‌నగర్‌లో దారుణం**

**జీడిమెట్ల :** నర్సరీ చదువుతున్న చిన్నారి పట్ల పాఠశాల ఆయా అమానుషంగా ప్రవర్తించింది. చెంపలపై కొడుతూ, కింద పడేస్తూ పాపపై విచక్షణారహితంగా దాడి చేసింది. బాలిక జుట్టు పట్టుకుని తలను పలుమార్లు సిమెంటు నేలకేసి బాదింది. అంతటితో ఆగక చిన్నారిని కింద పడేసి కాలితో తొక్కింది. ఈ పాశవిక ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ నగర్‌లో జరిగింది. దారుణాన్ని పాఠశాల పక్కనే ఉండే కొందరు పిల్లలు సెల్‌ఫోన్‌లో రికార్డు చేసి చిన్నారి తల్లిదండ్రులకు ఇవ్వడంతో ఆయా బాగోతం బయటపడింది. విషయాన్ని పాఠశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో బాధితులు ఆదివారం జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు వీడియో ఆధారంగా కేసు నమోదు చేశారు. తీవ్ర గాయాలతో ఉన్న బాలికను ఆస్పత్రికి తరలించారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా ప్రాంతానికి చెందిన సంతోషి, కలియా దంపతులు తమ ఐదేళ్ల కుమార్తె ధరిత్రితో కలిసి బతుకుదెరువు కోసం నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌కు వచ్చారు. సంతోషి.. షాపూర్ నగర్‌లోని పూర్ణిమా స్కూల్‌లో ఆయాగా పనిచేస్తోంది. ధరిత్రి అదే పాఠశాలలో నర్సరీ చదువుతోంది. ఈ కుటుంబం పాఠశాల ఆవరణలో ఓ గదిలో ఉంటోంది. ఆ పక్కనే మరో గదిలో అదే పాఠశాలలో ఆయాగా పని చేస్తున్న లక్ష్మమ్మ ఉంటోంది. సంతోషి.. బడి బస్సులో పిల్లలను ఇంటి దగ్గర దించి రావడం వంటి పనులను చేస్తోంది. అయితే, తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో లక్ష్మమ్మ కొన్ని రోజులుగా చిన్నారిని చితకబాదుతోంది. ఈ విషయాన్ని ఆ పాప అనేకసార్లు తల్లికి చెప్పింది. అయితే, సంతోషి ప్రశ్నించగా.. తానెందుకు కొడతానని లక్ష్మమ్మ సమాధానం చెప్పింది. ఈ క్రమంలో శనివారం సాయంత్రం తల్లి పాఠశాలలో లేని సమయంలో ధరిత్రిని లక్ష్మమ్మ దారుణంగా కొట్టింది. ఈ ఘటనను స్కూల్ పక్కన ఇంట్లో ఉన్న ఓ బాలుడు సెల్‌ఫోన్‌లో వీడియో తీసి చిన్నారి తల్లిదండ్రులకు ఇచ్చాడు. దీంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన లక్ష్మమ్మను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైజింగ్ తెలంగాణకు మూడు సూత్రాలు

మొదటి పేజీ తరువాయి

పెంచి పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థను తయారు చేస్తాం అని ఆయన వెల్లడించారు. గత అనుభవాల నుంచి నేర్చుకున్న పాఠాలతో భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన ఫ్యూచర్ తెలంగాణను ఆవిష్కరించారు. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి మూడు సూత్రాలు తీసుకొస్తున్నాం. క్యూర్, ప్యూర్, రేర్గా రాష్ట్రాన్ని విభజించాం. క్యూర్ అంటే కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ, ప్యూర్ అంటే పెరీ అర్బన్ ఎకానమీ, రేర్ అంటే రూరల్ అగ్రికల్చరల్ ఎకానమీ. ఈ మూడు రీజియన్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశాం అని భవిష్యత్ తెలంగాణ తీరును కళ్లకుకట్టారు. హైదరాబాద్ ఔటరీ రింగ్ రోడ్డు లోపల ప్రాంతంలో వివిధ విభాగాల పాలన ఉంది. అందుకే ఈ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియస్ గా గుర్తించాం. ఇక్కడి కాలుష్య కారక పరిశ్రమలు వెలుపలికి తరలిస్తాం. మూసీకాలుష్యం, వాహన కాలుష్యంలేని సిటీగా తీర్చిదోదుతామని చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. కాలుష్య రహిత నగరంగా మార్చాలంటే దీన్ని క్యూర్ చేయాల్సిందేనని అన్నారు. ఓఆర్ఆర్, త్రిపుల్ ఆర్ మధ్య ప్రాంతాన్ని పెరి అర్బన్ రీజియన్గా గుర్తించామన్నారు. ఈ ప్రాంతాన్ని మాన్యుఫ్యాక్చరింగ్ జోన్గా మారుస్తామని తెలిపారు. త్రిపుల్ ఆర్ బైటి ప్రాంతంనుంచి తెలంగాణ సరిహద్దు వరకు రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీగా గుర్తించాం, ఇందులో వ్యవసాయం, అనుబంధ రంగాలు వర్ధిల్లుతా యి. వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తులకు ఇదిఇ వేదికగా ఉంటుంది. సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఈ పాఅంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో ఆహార ఉత్పత్తి మిగులులో ఉంది, కానీ ప్రజలకు న్యూట్రీషన్ ఫుడ్ అందడంలేదన్నారు. ఆరోగ్య ఆహారం అందజేతకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ పాలసీలో నాణ్యమైన ఆహారం, నాణ్యమైన విద్య తదతర అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు చెప్పారు. ఓఆర్ఆర్ 122 కిలోమీటర్లు, ఆర్ఆర్ఆర్ 360 కిలోమీటర్ల తెలంగాణకు ఒక సమాహారంగా మారనున్నాయని, గ్రీన్ఫీలడ్ హైవేలు, బుల్లెట్ రైలు, మచిలీపట్నం పోర్టుకు కనెక్టివీటీతో తెలంగాణ " సమగ్ర ముఖచిత్రం మారుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు కోసం పారదర్శక పాలసీలు తీసుకురాబోతున్నాం. మా పోటీ ఏపీ, కర్ణాటక పక్క రాష్ట్రాలతో కాదు.. చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలతో....బెంగళూరు టూ హైదరాబాద్.. హైదరాబాద్ టూ అమరావతి.. అమరావతి టూ చెన్నైకి బుల్లెట్ ట్రైన్లు కావాలని కేంద్రాన్ని అడిగి ఒప్పించాం.బుల్లెట్ ట్రైన్లతో పాటు గ్రీన్ ఫీల్డ్ హైవేలు కూడా వేస్తున్నాం. మచిలీపట్నం పోర్టుకు కనెక్టివిటీ అభివృద్ధి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

**ప్రపంచంలోని దేశాలతో మాకు పోటీ...**

దేశంలో రెండున్నర శాతం జనాభా ఉన్న తెలంగాణ దేశానికి 5శాతం ఆదాయం ఇస్తోందన్నారు. దీనిని 10శాతనాఇకి పెంచేలా ప్రణాళికలు వేసుకున్నామన్నారు. చైనా, జపాన్, జర్మనీ, సౌత్ కొరియా, సింగపూర్లతోనే మాకు పోటీ. పక్క రాష్ట్రాలతో కాదు అని విస్పష్టంగా ప్రకటించారు. ప్రపంచంలోని ఆయా దేశాలే మాకు ఆదం.. వాటితోనే మాకు పోటీ అని వెల్లడించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్పై ముఖ్యమంత్రి



రేవంత్రెడ్డి ఆదివారం కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సచివాలయంలో మీడియాతో ముఖ్యమంత్రి మాట్లాడారు. డిసెంబరు 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సు ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. తెలంగాణకు రెండో మణిహారం రెడీ చేసుకుంటున్నామని స్పష్టం చేశారు. సోమ, మంగళవారాల్లో ఈ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ను మంత్రులు, సంబంధిత విభాగాల అధికారులు తమ శాఖ పరిధిలోని ప్రతి అంశాన్ని చర్చించి క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబరు 2వ తేదీ రాత్రికి అధికారులు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. డిసెంబరు 3, 4 తేల్లో అన్ని శాఖలు ఇచ్చిన నివేదికలను సీఎస్, స్పెషల్ సీఎస్, సీఎంవో అధికారులు పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులను చేసి తుది ప్రతి సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. 6వ తేదీ సాయంత్రం వరకు తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్సంపూర్ణంగా సిద్ధం కావాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ రూపకల్పన కోసం పూర్తి సమయం కేటాయించాలని ఆదేశించారు. గ్లోబల్ సదస్సు ఏర్పాట్లు నిర్వహణలో శాఖల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గ్లోబల్ సమ్మిట్ రైజింగ్ తెలంగాణ 2047 బ్రోచర్ ను సీఎం చేతుల మీదుగా విడుదల చేశారు. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడంతోపాటు తెలంగాణను బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని.. గ్లోబల్ సమ్మిట్లో విజన్ డాక్యుమెంట్ను ప్రకటిస్తామని చెప్పారు.

**గ్రేటర్లో 4 రకాల పాలనతో గందరగోళం**

గ్రేటర్ హైదరాబాద్లో 4 రకాలుగా స్థానిక సంస్థల పాలన జరిగేదని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణను 3 విభాగాలుగా విభజించుకున్నట్లు తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాలపై ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామన్నారు. నెట్ జీరో సిటీ, కాలుష్య రహిత నగరంగా హైదరాబాద్ను మార్చాలన్నదే తమ అభిమతమని ఆయన పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్లో సంక్షోభాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కోర్ అర్బన్ రీజియన్ ప్రాంతాన్ని సర్వీస్ సెక్టార్గా మారుస్తున్నామని, దీన్ని యూనిట్గా పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలు, బుల్లెట్ రైళ్ల కోసం కేంద్రాన్ని ఒప్పిస్తున్నామన్నారు. తెలంగాణకు మరిన్ని విమానాశ్రయాలు రావాల్సి ఉందన్నారు. తెలంగాణలో మరో 4 విమానాశ్రయాలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, రామగుండంలో ఎయిర్పోర్టులు త్వరలో రాబోతున్నాయన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కోసం కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని రేవంత్ రెడ్డి అన్నారు: హైవేలు, పోర్టులు, ఎయిర్పోర్టు కనెక్టివిటీ ద్వారా పెట్టుబడులను ఆకర్షించనున్నట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో రైతులను భాగస్వాము లను చేస్తామని, కొత్తగా క్యూర్, ప్యూర్, రేర్ పాలసీలు తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మూడు అంశాలతో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ను తయారు చేస్తున్నామన్నారు. ఆదాయం పెంచి పేదలకు పంచే విధానంతో బలమైన ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తయారు చేస్తామన్నారు.

**భవిష్యత్ తెలంగాణ అభివృద్ధికే పారదర్శక పాలసీలు**

భవిష్యత్ తెలంగాణ అభివృద్ధి కోసం పారదర్శక పాలసీలు తెస్తున్నామని సీఎం రేవంత్రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ల గురించి వివరించారు. విజన్ డాక్యుమెంట్లో రెండు ప్రధాన అంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో ఒకటి విజన్, రెండోది స్ట్రాటజీ అని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే లక్ష్యమని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపలి ఏరియాలో వివిధ విభాగాల పాలన ఉండి గందరగోళంగా మారిందని తెలిపారు. అందుకే ఈ ప్రాంతం మొత్తాన్ని కోర్ అర్బన్ రీజియన్గా గుర్తించామని చెప్పుకొచ్చారు. కాలుష్య రహితంగా హైదరాబాద్ను మార్చాల్సిఉందని సీఎంరేవంత్రెడ్డి పేర్కొన్నారు. పారదర్శక విధానలతో అద్భుతమైన పాలసీని జాతికి అంకితం చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ బలమైన ఆర్థిక రాష్ట్రంగా నిలదొక్కుకునేందుకు విజన్ డాక్యుమెంట్ను తయారు చేస్తున్నట్లు వెల్లడించారు. సంక్షేమ పథకాల అమలుకు విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేస్తున్నామని, ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి పారదర్శక పాలసీలు ఉండాలని పేర్కొన్నారు. పాలసీలకు పెరాలసిస్ వస్తే పెట్టుబడులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. విజన్ డాక్యుమెంట్లో లక్షలాది మందిని భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. ఐఎస్బీ, నీతిఆయోగ్ సంస్థల సహకారంతో విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని చెప్పారు.

# హైదరాబాద్‌కు ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ

**హైదరాబాద్ :** దేశ క్రీడా చరిత్రలో ఒకప్పుడు ఫుట్బాల్ పవర్ హౌస్ గా వెలుగొందిన భాగ్య నగరం హైదరాబాదు, ప్రపంచ ఫుట్బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ రాక ఒక చారిత్రక ఘట్టంగా మారనుంది. ఉప్పల్ స్టేడియంలో జరిగే 7 వర్సెస్ 7 ఎగ్జిబిషన్ ఫ్రెండ్లీ మ్యాచ్లో మెస్సీ బరిలోకి దిగనున్నాడు. అయితే ఈ మ్యాచ్లో మెస్సీతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఫుట్బాల్ ఆడ నున్నారు. ఆర్ఆర్ 9 జెర్సీతో సీఎం రేవంత్ ఈ మ్యాచ్ బరి లోకి దిగుతారని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల జట్టుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహిస్తారని చెప్పారు. మెస్సీ ఎల్ఎమ్ -10 జెర్సీలో ఆడుతారని ఆర్గనైజర్స్ పేర్కొన్నారు. మెస్సీ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి మ్యాచ్కు సంబంధించిన టికెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్ లో నవంబర్ 28 నుంచి అందుబాటులోకి వచ్చాయి. మెస్సీతో కలిసి టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి, కెప్టెన్ శుభ్మన్ గిల్ కూడా హైదరాబాద్ రానున్నట్లు ఈవెంట్ ఆర్గనైజర్స్ ప్రకటించారు. మెస్సీతో కలిసి కోహ్లి, శుభ్మన్ గిల్ కూడా ఫ్రెండ్లీ ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడనున్నా రని తెలిపారు. దిగ్గజ ఆటగాళ్లను చూసేందుకు ఇది మంచి అవకాశా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ స్టేడియంలో ఓ సెలబ్రిటీ ఫుట్బాల్ మ్యాచ్ను నిర్వహిస్తారు. అనంతరం మెస్సీని సన్మానించి, ఒక సంగీత విభావరిని కూడా ఏర్పాటు చేయనున్నారు. ఫుట్బాల్ అభిమానులు, క్రీడా ప్రియులు ఎంతో ఆసక్తిగా ఈ ఈవెంట్ కోసం ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ 13-15 వరకు మెస్సీ భారత్లో పర్యటించనున్నాడు. డిసెంబర్ 13 ఉదయం కోల్కతా ఈడెన్ గార్డెన్స్కు వెళ్లనున్న మెస్సీ.. అదే రోజు సాయంత్రం హైదరాబాద్కు రానున్నారు. డిసెంబర్ 14 సా యంత్రం ముంబైలోని వాంఖడే స్టేడియానికి వెళ్లనున్నారు. డిసెంబర్ 15 మధ్యాహ్నం ఒంటి గంటకు ఢిల్లీలోకి అరుణ్ జైట్లీ స్టేడియాన్ని సం దర్శిస్తారు. ఇప్పటికే ఈ పర్యటనపై మెస్సీ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ పెట్టాడు. డిసెంబర్ 13న హైదరాబాద్ నగరంలో మెస్సీ పర్యటన ఖరారైన నేపథ్యంలో, దాదాపు అర్ధ శతాబ్దం క్రితం మసకబారిన హైద రాబాద్ ఫుట్బాల్ వైభవం మళ్లీ పట్టాలెక్కుతుందా అనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. 1950ల నుంచి 1970ల వరకు హైదరాబాద్ లోని ఫుట్బాల్ అంటే దేశవ్యాప్తంగా ఒక ఉత్సాహం ఉండేది. విక్టర్ అమల్రాజ్, తులసీదాస్ బలరామ్, సయ్యద్ నయీమ-ుద్దీన్ వంటి దిగ్గజాలు ఈ గడ్డ నుంచే భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. ఏకంగా 14 మంది ఒలింపియన్లు, 21 మంది అంతర్జాతీయ క్రీడాకారులను భారత ఫుట్బాలు అందించిన ఈ నగరం, ఒకప్పుడు కోల్కతా దిగ్గజాలైన ఈస్ట్ బెంగాల్, మోహన్ బగాన్లలకు సైతం గట్టి పోటీ ఇచ్చిం ది. ఆస్వర్ణయుగం కాలక్రమేణా మరుగున పడినా, మెస్సీ రాకఇప్పుడు ఆజ్ఞాపకాలను మళ్లీసజీవంచేస్తోంది. సాకర్ లెజెండ్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ టూర్ సర్వత్రా ఆసక్తి రేకెత్తిస్తోంది. ఫుట్బాల్ను ఎంత గానో ఇష్టపడే సీఎం రేవంత్ మెస్సీతో మ్యాచ్ కోసం బిజీ షెడ్యూల్లో నూ రాత్రి పూట ప్రాక్టీస్ చేస్తున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి.

**తెలంగాణలోని ఫుట్బాల్ క్రీడకు పునరుజ్జీవం**

ప్రపంచ క్రీడా చరిత్రలోనే అత్యున్నత క్రీడాకారుడిగా పేరొందినలియోనల్ మెస్సీ హైదరాబాద్కు రావడం అనేది కేవలం ఒక ప్రచార కార్యక్రమం మాత్రమే కాదు, తెలంగాణలోని ఫుట్బాల్ క్రీడకు పునరు జ్జీవనాన్ని అందించే ఒక ఉత్ప్రేరకం అని చెప్పవచ్చు. ఈ పర్యటనలో అత్యంత ప్రధాన ఆకర్షణగా నిలవనున్నది తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి- మెస్సీ మధ్య జరగబోయే స్నేహపూర్వక ప్రదర్శనగా ఈ మ్యాచ్ను పరిగణిస్తున్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం (ఉప్పల్) వేదికగా జరగనున్న ఈ మ్యాచ్లో, ముఖ్యమంత్రి ఆర్ఆర్ -9 జెర్సీని, మెస్సీ ఎల్ ఎం - 10 జెర్సీని ధరించి తమ తమ జట్లకు సార థ్యం వహిస్తారు. కేవలం కొద్ది నిమిషాల పాటు జరిగే ఈ ఫుట్బాల్ ఫెస్టివల్లో, మెస్సీ తన అద్భుతమైన డ్రిబ్లింగ్ మాయాజాలాన్ని ప్రదర్శి ంచనున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా క్రీడాభిమాని కావడంతో, ఇద్దరు ప్రముఖులు కిక్-ఆఫ్ చేయబోయే ఈ హై-ప్రొఫైల్ మ్యాచ్, ప్రపంచ మీడియా దృష్టిని ఒక్కసారిగా హైదరాబాద్పైకి మళ్లించడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.

**ప్రారంభమైన టికెట్ల విక్రయం**

ఫుట్బాల్ స్టార్ ప్లేయర్, అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ హైదరాబాద్కు రానుండటంతో నగరంలో క్రీడా సందడి మొదలైంది. వచ్చే నెల 13న ఉప్పల్ స్టేడియంలో మెస్సీ గౌరవార్థం ఓ ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్కు సంబంధించిన టికెట్ల అమ్మకాలు గురువారం నుంచి జొమాటో యాప్, వెబ్సైట్లో ప్రారం భమయ్యాయి. టికెట్ల ధరలను నిర్వాహకులు రూ.1750 నుంచి రూ. 30,000 వరకు నిర్ణయించారు. ప్రస్తుతం రూ.2,000, రూ.3,250, .5,000, 5.7,000, 5.8,000, 5.13,500 అందుబాటులో ఉన్నాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 1
డిసెంబర్
2025





# రాష్ట్రంలోని 12 డిఎస్సిడిఓ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలి

### ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ



మహబూబ్ నగర్, నవంబర్ 30(రోమింగ్ న్యూస్): షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లోని 12 డిఎస్పిడిఓ పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని టి జి ఎస్ సి డి డి స్టాఫ్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. 12 జిల్లాలలో పూర్తిస్థాయి జిల్లా అధికారులు లేకపోవడం వలన పాలనలో స్తబ్దత ఏర్పడిందని ఎఫ్ ఎ సి అధికారులు పూర్తి సమయాన్ని కేటాయించలేకపో తున్నారని రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు సత్యనారాయణ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ ఎస్సీ డి డి మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక సూపరింటెండెంట్ జి.తిరుపతయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కోశాధికారి కే.జీవన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.చంద్రశేఖర్, కావలి కవిత ముదిరాజ్, సీనియర్ సూపరింటెండెంట్ రాంజీ రావు తదితరులు హాజరైన ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పు



సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపరింటెండెంట్ లను ఏవోలుగా గెజిటెడ్ హెూదా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టులను జూనియర్ అసిస్టెంట్ లుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బందికి 25% కోటాను కల్పించాలని, జిల్లాలో కేడర్ స్ట్రెంత్ ను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పూజరీ నరసింహులు, విష్ణుమూర్తి, కూన స్కైలాబ్, రుష్యేంద్ర ఠాగూర్, తిరుపతయ్య, ప్రవీణ్ కుమార్, రమేష్, కిరణ్ కుమార్, శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా నామినేషన్ల స్క్రూటినీ

### యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: సర్పంచ్ ఎన్నికల కోసం అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టామని యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు. యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లిలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట మండలంలో దాఖలైన 162 సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్లు, 575 వార్డు అభ్యర్థుల నామినేషన్లను రిటర్నింగ్ ఆఫీసర్లు స్క్రూటినీ చేయగా.. ఒక వార్డు అభ్యర్థి నామినేషన్ రిజెక్ట్ అయిందని తెలిపారు. చిన్నగౌరాయపల్లిలో 7వ వార్డు బీసీ మహిళ రిజర్వేషన్ కాగా.. పురుషుడు నామినేషన్ వేయడంతో.. ఆ నామినేషన్ ను తిరస్కరించినట్లు పేర్కొన్నారు. స్క్రూటినీ ప్రక్రియ జాగ్రత్తగా చేపట్టాలని, నామినేషన్లను క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్లకు సూచించారు.



# యాదగిరిగుట్టలో వాహనాల ముమ్మర తనిఖీలు





### ఏసీపీ శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

### ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన పోలీసులు

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలో పోలీసులు వాహన తనిఖీలను ఆదివారం ముమ్మరం చేశారు. యాదగిరిగుట్ట డివిజన్ ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, సీఐ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా సోదాలు చేశారు. యాదగిరిగుట్ట నుండి రాయగిరి వెళ్లే దారిలో సన్నిధి హెూటల్ సమీపంలో చెక్ పాయింట్ ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ.. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేశామని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రూ.50 వేల లోపు మాత్రమే నగదు క్యారీ చేయాలని, ఆపైన క్యాష్ ఉంటే సంబంధిత డాక్యుమెంట్లు చూపించాలని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు సైదయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

# రెడ్డి సంఘం చెంగిచెర్ల నూతన కమిటీ ఏకగ్రీవం



మేడిపల్లి, రోమింగ్ న్యూస్: చెంగిచర్ల రెడ్డి సంఘము నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ముగిసింది. రెడ్డి సంఘం చెంగిచర్ల ఆడక్ కమిటీ మోతే రఘు తిరుపతిరెడ్డి, చిర్ర శ్రీధర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి, ఆధ్వర్యంలో నూతన రెడ్డి సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులు బొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి, కేతిరెడ్డి శశిధర్ రెడ్డి, అధ్యక్షులు బండం వెంకట్ రెడ్డి, ఉపాధ్యక్షులు %జప్త్ర%.మోహన్ రెడ్డి, %=%. రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి %ూ%.శేఖర్ రెడ్డి, కోశాధికారి %జ%. రఘుపాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ రంగా బ్రహ్మన్న గౌడ్ నూతన కమిటీని శాలువతో సత్కరించినారు. నూతన రెడ్డి సంఘం కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమం రెడ్డి సంఘం చెంగిచెర్ల కమిటీ సభ్యులు, రెడ్డి సంఘం కుటుంబ బంధువులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం

### పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చిన ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: టిపిసిసి ఎస్సి డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి గ్రామంలో కష్టపడి పనిచేయాల్సిన అవసరాన్ని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ శక్తి మరింత బలోపేతం కావాలంటే ప్రతి కార్యకర్త బాధ్యతగా ముందుకు రావాలని ఆయన పేర్కొన్నారు. పులిగిల్ల బాలయ్య గారు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్, కార్యకర్తలకు ముఖ్య సూచనలు చేశారు:

1. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరేలా కృషి చేయాలి.
2. ప్రజలతో మమేకమై పార్టీ అభ్యర్థులను గెలిపించాలి.
3. ఐక్యతతో ముందుకు సాగితే కాంగ్రెస్ విజయం ఖాయమని నమ్మకం వ్యక్తం చేశారు.
4. ప్రజల విశ్వాసమే పార్టీ బలం %-% గెలుపే మన లక్ష్యమని హితవు పలికారు.

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి ఒక్క ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులు, ప్రతి కార్యకర్త తన వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మల్కాపూర్ లో 8వ వార్డుకు 'నో' నామినేషన్

### ఎస్టీ రిజర్వ్ అయినా ఎస్టీ ఓటర్లు లేకపోవడంతో దాఖలవ్వని నామినేషన్లు




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని 8వ వార్డుకు ఒక్క నామినేషన్ కూడా రాలేదు. మల్కాపూర్ లో ఎనిమిది వార్డులు ఉండగా.. 8వ వార్డు ఎస్టీ జనరల్ గా రిజర్వేషన్ అయింది. కానీ ఎస్టీ ఓటర్లు ఒక్కరు కూడా లేరు. దీంతో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. 8వ వార్డులో గతంలో ఇద్దరు ఎస్టీ ఓటర్లు ఉండగా.. ఆ ఇద్దరు బీల్యాతండాకు తమ ఓటును మార్చుకున్నారు. దీంతో 8వ వార్డు ఎస్టీ రిజర్వ్ అయినా ఎస్టీ ఓటర్లు లేని కారణంగా నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో మల్కాపూర్ 8వ వార్డు ఓటర్లు కేవలం సర్పంచ్ అభ్యర్థులకు మాత్రమే ఓటు వేయనున్నారు. కాగా మల్కాపూర్ సర్పంచ్ స్థానం ఎస్సీ జనరల్ రిజర్వు అయింది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 1
డిసెంబర్
2025




# యాదగిరిగుట్టలో భక్తుల కోలాహలం

**ధర్మదర్శనానికి మూడు, స్పెషల్ దర్శనానికి గంట సమయం**

**ఆదివారం ఆలయానికి రూ.48.99 లక్షల ఆదాయం**

యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. రద్దీ కారణంగా కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపాలు కోలాహలంగా దర్శనమిచ్చాయి. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో.. స్వామివారి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఉదయం సుప్రభాతంతో మొదలై రాత్రి పవళింపుసేవతో ముగిశాయి. ఆలయంలో నిర్వహించిన స్వామివారి నిత్యకల్యాణం, సుదర్శన నారసింహ హెూమం, సువర్ణపుష్పార్చనలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఇక భక్తులు జరిపించిన పలు రకాల పూజలు, నిత్య కైంకర్యాల ద్వారా ఆదివారం ఆలయానికి రూ.48,99,878 ఆదాయం వచ్చింది. అత్యధికంగా ప్రసాద విక్రయం ద్వారా రూ.17,23,370, వీఐపీ దర్శన టికెట్ల ద్వారా రూ.8.70 లక్షలు, కొండపైకి వాహనాల ప్రవేశంతో రూ.5,98,500, బ్రేక్ దర్శనాలతో రూ.4,20,900 అదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.







## యాదగిరిగుట్టలో నూతన నిత్యాన్నదాన సత్ర భవనం ప్రారంభం

**రూ.23 కోట్ల వ్యయంతో**

**1.20 ఎకరాల విస్తీర్ణంలో అన్నదాన సత్రం**

**అన్నదాన సత్ర నిర్మాణానికి ఏపీకి చెందిన వేగేశ్న అనంతకోటి రాజు రూ.14 కోట్లు విరాళం**





యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నిత్యాన్నదాన సత్ర భవనం ఆదివారం నుండి అందుబాటులో వచ్చింది. దాతలు, వైటీడీఏ, దేవస్థానం సహకారంతో నూతనంగా నిర్మించిన నిత్యాన్నదాన సత్ర భవనాన్ని ఆదివారం ఆలయ ఈవో వెంకటరావుతో కలిసి అన్నదాన సత్ర భవన నిర్మాణ దాత వేగేశ్న అనంతకోటి రాజు ప్రారంభించారు. భవన నిర్మాణానికి మొత్తం రూ.23 కోట్లు ఖర్చు కాగా 1.20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించారు. భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమగోదావరి జిల్లా గణపవరానికి చెందిన వేగేశ్న అనంతకోటి రాజు రూ.14 కోట్లు విరాళం ఇవ్వగా.. మిగతా ఖర్చులు వైటీడీఏ, దేవస్థానం భరించింది. ఈ భవనంలో రెండు డైనింగ్ హాళ్లు, రెండు వెయిటింగ్ హాళ్లతో పాటు 12 స్టోర్ రూం ఉన్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వంట పరికరాలు, గిన్నెలు శుభ్రం చేసే మిషిన్లు, బాయిలర్లు, పైప్ లైన్లు, గ్యాస్ స్టౌవ్ లతో విశాలమైన వంట గదిని నిర్మించారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన అన్నదాన సత్ర భవనంలో ఒకేసారి రెండు వేల నుండి ఐదు వేల మంది భక్తులు కూర్చొని భోజనం చేసేలా భవనాన్ని తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహమూర్తి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ, ఏఈవోలు గజవెల్లి రఘు, జూషెట్టి కృష్ణ, శంకర్ నాయక్, నవీన్, సూపరింటెండెంట్లు, ఆలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బీసీల హామీలు అమలు చేయాలి

**కాంగ్రెస్‌పై బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆగ్రహం : చిక్కడపల్లిలో మ్యానిఫెస్టో దగ్ధం**






హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టకపోవడంతో కాంగ్రెస్‌పై బీసీ సంఘాల్లో ఆగ్రహం ఉధృతమైంది. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద బీసీ పొలిటికల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మ్యానిఫెస్టోను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్లు అయిలి వెంకన్న గౌడ్, యెలికట్టే విజయకుమార్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్ మాట్లాడుతూ...అగ్రకుల పార్టీలు బీసీల రాజకీయ జీవితాలను అడ్డుకునే కుట్రలు చేస్తున్నాయన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇప్పుడే జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కనీసం 17 శాతం రిజర్వేషన్ కూడా ఇవ్వలేకపోవడం బీసీలను మోసం చేసినట్టే అన్నారు. బీసీల ఓటు కోరే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదని ఫ్రంట్ నాయకులు ఫైరయ్యారు. కార్యక్రమంలో ఎస్. దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, వి. నాగభూషణం, సింగం నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం 1 డిసెంబర్ 2025








# మహిళల కోసం ప్రత్యేకంగా ఎం ఎస్ఎంఈ పార్కులు

## ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి చేసేలా ప్రణాళికలు

## వుమెన్ ఎంపవర్ మెంట్' ఇంటి నుంచే మొదలవ్వాలి

## 'వీ-ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడు క'లో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్:** తెలం గా ణ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియో జక వర్గంలో మహిళల కోసం ప్రత్యే కంగా ఎంఎస్ఎంఈ పార్కును అభి వృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్ర కటించారు. మహిళా సాధికారతను మాటల్లో కాకుండా చేతల్లో చేసి చూపిస్తున్నామన్నారు. 2047 నాటి కి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రి లియన్ డాలర్లకు చేర్చాలన్న లక్ష్య సాధనలో మహిళలను కీలక భాగ స్వామ్యం చేస్తామన్నారు. 'వీ హబ్' ఆధ్వర్యంలో ఆదివారం జూబ్లీహి ల్స్ లోని డా. బీఆర్ అంబేద్కర్ ఓపె న్ యూనివర్సిటీలో నిర్వహించిన 'వీ - ఎనేబుల్ గ్రాడ్యుయేషన్ వేడు క'కు ఆయన ముఖ్య అతిథిగా హా జరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా సాధికారత పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చా లంటే మార్పు అనేది ఇంటి నుంచే మొదలు కావాలన్నారు. ఇప్పుడి ప్పుడే సమాజంలో ప్రగతిశీల మా ర్పు కనిపిస్తుందని, ఇది ఆహ్వానిం చదగ్గ పరిణామన్నారు. 2017-18 నుంచి 2023-24 మధ్య కాలంలో మహిళాశ్రామిక శక్తి భాగస్వామ్యం 22 శాతం నుంచి 40.3 శాతానికి పెరగడమే ఇందుకు నిదర్శనమ న్నారు. తెలంగాణలో మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతం అ ని, ఇది జాతీయ సగటు 45.2 శా తం కంటే ఎక్కువగా నమోదు కావ డం రాష్ట్ర పురోగతిని ప్రతిబింబి స్తోందన్నారు. మహిళలు కూడా పు రుషులకు ధీటుగా వ్యాపారాలు ప్రా రంభించి విజయవంతంగా నిర్వ హించగల రని 'వీ హబ్' నిరూపిం చిందన్నా రు. ఈ స్ఫూర్తితో ఔత్సాహిక మ హిళా పారిశ్రామికవేత్తలు ప్రారంభిం చే స్టార్టప్స్ ను అంతర్జాతీయ స్థా యిలో ఎంటర్ ప్రైజెస్ గా మార్చేలా 'వీ హ బ్ 2o'కు ప్రణాళికలు రూ పొందిస్తున్నామన్నారు. ఈ వేదిక ద్వారా ఒకేచోట స్కిల్స్, టెక్నాలజీ, ఫైనాన్స్, మార్కెట్, మెం టార్షిప్ అందుబాటులో ఉండేలా 'ఎ కో సిస్టం' ను అభివృద్ధి చే స్తామ న్నారు. మహిళల ఆలోచన తీరులో నూ మార్పురావాలని, ఉద్యోగాల కోసం కాకుండా వాటిని సృష్టించే లా కొత్త గా ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రీడాకారి జ్వాల గుప్తా, ఫిలిం ప్రొడ్యూసర్ ప్రి యాంక దత్, వీహబ్ సీఈవో సీతా పల్లచోళ్ల పాల్గొన్నా రు.

# ఐక్యంగా పనిచేస్తే.. అధికారం మనదే

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెసను ఓడించడం కష్టమేం కాదు

## ఒక్కసారి పార్టీ కండువా వేసుకుంటే బీజేపీ కుటుంబమే..

## రాంచందర్‌కు నాలాంటి లక్ష మంది మద్దతు: బీఎల్ సంతోష్

## పార్టీకి కార్యకర్తలే సుప్రీం: రాంచందర్‌రావు

**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పనిచేయాలని బీజేపీ సంస్థాగత జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ పిలుపునిచ్చారు. రాష్ట్ర పార్టీలో పలువురు సీనియర్ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు పతాకస్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఆయన తనదైన శైలిలో స్పందించారు. 'మీరంతా ఐక్యంగా పనిచేయండి.. కలిసి పనిచేస్తే కాంగ్రెసను ఓడించడం కష్టమేం కాదు' అని వ్యాఖ్యానించారు. కొత్త, పాత అన్న వాదనకు తావులేదని, ఒకసారి పార్టీ కండువా వేసుకుంటే అంతా బీజేపీ కుటుంబ సభ్యులే అని చెప్పారు. ఎంత క్రియాశీలకంగా పనిచేస్తే పార్టీ నాయకత్వం కూడా అంతే స్థాయిలో స్పందిస్తుందని పార్టీ శ్రేణులనుద్దేశించి అన్నారు. ఆదివారం తుక్కుగూడలోని ఓ ఫంక్షన్ హాలులో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అధ్యక్షతన సంస్థాగత వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి బీఎల్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్ పాటిల్, కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ అధికార ప్రతినిధి సందీప్ పాత్రాతో పాటు రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జ్‌లు ఈ వర్క్‌షాపలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంస్థాగత బలోపేతం, పోలింగ్ బూత్‌స్థాయి కార్యక్రమాల నిర్వహణపై ప్రధానంగా చర్చించారు. బీఎల్ సంతోష్ మాట్లాడుతూ.. అన్నీ పరిశీలించిన తర్వాతే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్‌రావును నియమించినట్లు స్పష్టం చేశారు. 'రాంచందర్‌రావును అధ్యక్షుడిగా నియమించినప్పుడు కొంతమంది అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు మా దృష్టికి వచ్చింది. ఆయన శక్తిసామర్థ్యాలు అన్నీ పరిశీలించాకే ఆయన్ను నియమించాం. ఎవరిని యుద్ధ సమయంలో వాడుకోవాలో, ఎవరిని శాంతి సమయంలో వాడుకోవాలో పార్టీకి తెలుసు.. రాంచందర్‌రావుకు నాలాంటి వాళ్లు లక్ష మంది మద్దతు ఉంది. ఆయనపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా ఏమీ కాదు. కేంద్ర పార్టీ మొత్తం ఆయనకు అండగా ఉంది' అని వ్యాఖ్యానించారు. పార్టీలో క్రమశిక్షణ ఉల్లంఘించిన వారు ఏ స్థాయిలో ఉన్నా చర్యలు తీసుకోవాలని ఆయన రాంచందర్‌రావుకు సూచించినట్లు సమాచారం. 'పార్టీలో నాయకుల అనుచరులుగా కాకుండా కార్యకర్తలుగా ఎదగండి. రాంచందర్‌రావుకు మద్దతుగా నిలవండి' అని బీఎల్ సంతోష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పంచాయతీ ఎన్నికలను ఒక అవకాశంగా మలుచుకుని స్థానికంగా ఎదగాలని సూచించారు. ఒక్కో నాయకుడు ఐదారు పంచాయతీల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయాలని ఆదేశించారు. బీజేపీకి కార్యకర్తలే సుప్రీం అని రాంచందర్‌రావు అన్నారు. తెలంగాణలో పార్టీ బలోపేతం దిశగా ఈ వర్క్‌షాప్ కీలక అడుగు కాబోతోందని చెప్పారు. 'వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడమే మన లక్ష్యం. కలిసికట్టుగా పనిచేద్దాం' అని పిలుపునిచ్చారు.

# హిల్ట్ కుంభకోణంలో మీ పాత్ర ఎంత?

## మీ మౌనం రేవంత్ రెడ్డి అవినీతికి అంగీకారమా?

## తెలంగాణ ప్రజల ఆస్తి కాంగ్రెస్ పాలకులకు ఏటీఎం

## సమాధానం ఇవ్వకపోతే అవినీతిలో మీరూ భాగస్వాములే

## రాహుల్ గాంధీకి కేటీఆర్ బహిరంగ లేఖ



**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ఫర్మేషన్ పాలసీ భారత దేశంలో అత్యంత భారీ కుంభకోణానికి తెరతీస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశా రు. రూ. 5లక్షల కోట్ల పైగా చేతులు మారే ఈ కుంభకోణంపై కాంగ్రెస్నేత రాహుల్ గాంధీ స్పందించని పక్షంలో ఆయనను కూడా అనుమానించాల్సి వస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు. హిల్ట్ కుంభకోణం పై తక్షణం స్పందించాలని డిమాండ్ చేస్తూ కేటీఆర్ కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీకి లేఖ రాశారు. అత్యంత అవినీతితో కూడుకున్న హిల్ట్ పాలసీ తెలంగాణ ప్రజలను ఆందోళనకు గురిచేస్తోం దాని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భారీ ఎత్తున అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు, అధికారదుర్వినియోగం, రాజ్యాంగ విరుద్ధ చర్యలు జరుగుతున్నా ఎందుకు స్పందించడంలేదని లేఖలో రాహుల్ గాంధీని కేటీఆర్ ప్రశ్నించారు. హిల్ట్ అవినితి విధానంతో విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే ఆక్రమించనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరా బాద్ నగరంలోని బాలానగర్, జీడిమెట్ల, సనత్ నగర్, ఉప్పల్, మల్లాపూర్, రామచంద్రా పురం, హయత్నగర్ వంటి కీలక క్లస్టర్ లలో మునుపటి ప్రభుత్వాలు సుమారు 9,800 ఎకరాల పారిశ్రామిక భూమిని కేటాయించాయని కేటీఆర్ తన లేఖలో వివరించారు. ఈ భూములను మొదట పారిశ్రామిక వృద్ధి, ఉపాధి కల్పన మరియు దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి రాయితీ ధరలకు ఇచ్చారని వివరించారు. అయితే, కొత్త హిల్ట్ పాలసీ కింద పారిశ్రా మిక భూములను కలిగి ఉన్నవారు ఇప్పుడు ఆ భూములను వాణిజ్య లేదా నివాస జోన్లుగా మార్చుకోవడానికిభూముల విలువలో 30 శాతం చెల్లిస్తే చాలని పాలసీలో ఉందని తెలిపారు. ప్రస్తుత మార్కెట్ ధరలు చాలా రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ, ఈ విధానం ప్రజాలకు దక్కాల్సిన ఆస్తులను తక్కువ ఖర్చుతో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి, లక్షల కోట్ల విలువైన భూమిని నామమాత్రపు ధరకు క్రమబద్ధీకరిస్తుందని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.

### డబ్బులు దండుకోవడమే రేవంత్ విధానం

వేల కోట్ల విలువైన ఆస్తుల మార్పిడికి 45 రోజుల్లో ఫాస్ట్-ట్రాక్ ఆమోదాలు ఇవ్వాలనే ప్రభుత్వ నిర్ణయంపై క నాడా కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత తొందరపాటుతో కూడిన ప్రక్రియలో పారదర్శకతలేదని, కేవలం డబ్బులు దండుకోవడానికే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. మొత్తం పాలసీలో దాగిఉన్న రాజకీయ అవినీతి అనేక ప్రశ్నలను లేవనెత్తుతుందని కేటీఆర్ తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ వెలుపలికి కాలుష్య పరిశ్రమలను తరలించాలనేదే విధానం అంటూ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలను మోసం చేస్తున్నదని విచారం వ్యక్తం చేశారు. పరిశ్రమల తరలింపు ప్రధాన లక్ష్యం అయితే, ఇది మొత్తం పరిశ్రమలకు ఒక పాలసీ నిర్ణయంగా కాకుండా పూర్తి స్వచ్ఛందంగా నచ్చిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలనడం అనేక సందేహాలకు తావు ఇస్తున్నదని పేర్కొన్నారు. ఒక్కొక్క దరఖాస్తు వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం భూముల బదిలికి ఆమోదం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రస్తుతం ఉన్న పరిశ్రమల తరలింపుకు ఎలాంటి గడవు నిర్ధారించక పోవడం, అసలు పరిశ్రమలు తరలి వెళ్తాయా లేదా అన్న అంశాన్ని ప్రకటించకపోవడం వంటి అనేక లోపభూయిష్ట మైన పాలసీని కేవలం డబ్బులు దండుకోవడమే ఏకైక లక్ష్యంగా రేవంత్రెడ్డి సర్కార్ తీసుకువచ్చిందని ఆరోపించారు. ఈ పాలసీతో హైదరాబాద్ లో కొత్త పారిశ్రామికాభి వృద్ధికి బదులుగా, పాత పారిశ్రామిక యూనిట్ల స్థానంలో ఆకాశహర్మ్యాలు మరియు వాణిజ్య సముదాయాలు పెరిగే అవకాశం ఉందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని కొద్ది మంది కాంగ్రెస్ నాయకులు, పలుకుబడి కలిగిన రియల్ ఎస్టేట్ గ్రూపులు మరియు ముఖ్యమంత్రికి సన్నిహితంగా ఉన్న రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్తలకు, కుటుంబంలోని వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చే విధంగా పాలసీ రూపొందించబ డిందని తెలిపారు. వీరందరికీ నామమాత్రపు ధరకి రాజధాని నగరంలోని అత్యంత విలువైన భూములను పొందడానికి రూపొందించిన పాలసీ అన్నారు. అధికారం లో ఉన్న కాంగ్రెస్ పెద్దలు అవినీతి కోసం డబ్బుల కట్టల కోసం తీసుకువచ్చిన ఈ పాలసీ ముమ్మాటికి తెలంగాణ ప్ర జల నమ్మకాన్ని ద్రోహం చేయడమే విచారం వ్యక్తం చేశారు.

### రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే అంగీకరించినట్లే

కేసీఆర్ పాలనలో భూ వినియోగ మార్పిడికి పారిశ్రామిక యూనిట్లు 100 నుండి 200 శాతం చెల్లించాలని కఠినమైన నిబంధనలను అమలు చేసిందని కేటీఆర్ పేర్కొన్నారు. దీనివల్ల రాష్ట్ర ఖజానాకు సరైన పరిహారం అందేలా చూసుకుందని వివరించారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిబంధనలు తొలగించి, రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడతామంటే ఒప్పుకునేది లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పైన టిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందన్నారు. తను రాస్తున్న ఈ బహిరంగ లేక కు రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చే సమాధానం తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విధంగా ఉంటుందా అనేది ప్రజలు గమనిస్తారని చెప్పారు. రాహుల్ గాంధీ మౌనంగా ఉంటే రేవంత్ రెడ్డి అవినీతిని అంగీకరిస్తున్నట్లు భావించవచ్చని లేఖలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలవి వాగ్దానాలు వట్టి బూటకమని తేలిపోయింది

## శీతాకాల పార్లమెంటు సమావేశా ల్లో

## పార్లమెంటును ముట్టడించే బా ధ్యత కాంగ్రెస్ దే

## రాష్ట్ర అసెంబ్లీ చేసిన చట్టాన్ని

## పార్లమెంటులో ఆమోదించే బాధ్యత బిజెపిదే

## జనవరిలో రాష్ట్ర వ్యాప్తంగా

## బీసీల రథయాత్ర నిర్వహిస్తాం

## ఫిబ్రవరిలో లక్షలాదిమందితో

## హైదరాబాద్ ను దిగ్బంధిస్తాం

## కాంగ్రెస్ పార్టీ బుద్ధి కుక్క తోక వంకర లాంటిది

## రాజ్యాంగ సవరణ జరిగే వరకు పోరాటం

## ఆపొద్దన్న మధుసూదన చారి, ఈటేల రాజేందర్



**హైదరాబాద్:** కాంగ్రెస్, బిజెపిలు బీసీలను నమ్మించి నయ వంచనకు గురి చేశాయని, కాంగ్రెస్, బిజెపిలవి వాగ్దానాలు వట్టి బూటక మని తేలిపోయిందని బిసి జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మీరు మా కుసర్పంచ్ సీటు ఇవ్వకుంటే, మే ము మీ సీఎం సీటు గుంజుకుంటా మని హెచ్చరించారు. బీసీ రిజ ర్వే షన్ల విషయంలో కాంగ్రెస్ మొదటి ముద్దాయి అయితే రెండవ ముద్దా యి బిజెపి అని, రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు చట్టం చేసినప్పుడు మద్దతు ఇచ్చిన బిజెపి ఢిల్లీ లో చట్టం ఆమోదించే బాధ్యత ఉ న్నప్పటికీ నేటి వరకు చట్టం ఆమో దించకుండా బీసీలకు ద్రోహం తలపె డుతుందని ఆయన ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు క ల్పించిన తర్వాతనే స్థానిక ఎన్ని క లకు వెళ్తామని నమ్మించి మోసగిం చిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వంకే ద క్కుతు%శీ%దని, అసెంబ్లీలో మద్దతిచ్చి కేంద్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇ వ్వకుండా బీసీలను నయవంచన చేసిన చరిత్ర బిజెపి కే దక్కుతుంద ని, బీసీ జేఏసీ ఛైర్మన్ జాజుల శ్రీని వాస్ గౌడ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఫైర్ అయ్యారు. ఆదివారం తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన చలో హైదరాబాద్ పిలుపు మేరకు బీసీల రాజకీయ యుద్ధ బే రి మహాసభ హైదరాబాదులోని ఇం దిరా పార్క్ వద్ద జరిగింది. ఈ మ హాసభకు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కదిలి వచ్చారు. బీసీ జేఏసీ వర్కింగ్ ఛైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కు ల సంఘాల జేఏసీ ఛైర్మన్ కుందా రం గణేష్ చారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జేఏసీ ఛైర్మన్ జా జుల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ శాస న సభ పక్ష నేత సిరికొండ మధు సూదనాచారి, మాజీ మంత్రి వి శ్రీని వాస్ గౌడ్, సాహిత్య అకాడమీ మా జీ ఛైర్మన్ జూలూరి గౌరీ శంకర్, తె లంగాణ క్రాంతి అధ్యక్షులు పృధ్వీ రాజ్ యాదవ్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్యలు పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు రాజ్యాధి కారం తగ్గకుండా కుట్ర చేస్తున్నార ని, బీసీలు సర్పంచ్ లు కాకుండా ఓ ర్పులను కోర్టులను వేదికలుగా చే సుకుని బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకు లు బీసీల నోటికాడు ముద్దను లాగే సుకున్నారని ఆయన మండిపడ్డా రు. సర్పంచ్ సీటు ఇవ్వని అగ్రకులా ల సీఎం సీటును గుంజుకుందామ ని, వచ్చే 2028 ఎన్నికలు బీసీలు అంత ఐక్యమై రాజకీయ అధికారం సాధించుకుందామని ఆయన పిలు పునిచ్చారు. 42 శాతం చట్టబద్ధంగా ఇస్తామన్న రిజర్వేషన్లు ఏమో కానీ, గత ఎన్నిక లలో కల్పించిన 23% రిజర్వేషన్లు ప్రస్తుతం తగ్గించి 17% కుదించారా ని, బీసీలకు రిజర్వేషన్లు అన్యా యం జరిగిందని సాక్షాత్తు బీసీ కమి షన్ సీఎంకు లేక రాసిందని ఈ సం దర్భంగా ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇప్పటికైనా బీసీలకు చిత్తశుద్ధి ఉంటే సీఎం ఎత్రుత్వంలో అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లాలని, రా హుల్ గాంధీ ద్వారా శీతాకాల పార్ల మెంటు సమావేశం ఆయన డిమాం డ్ చేశారు, 42 శాతం రిజర్వేషన్లు తగ్గించి బీసీలకు అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ వైఖరి వైఖరి పై రాహు ల్ గాంధీ ఇప్పటివరకు స్పందించ కపోవడం చాలా బాధాకరమన్నా రు. రిజర్వేషన్లు తగ్గించిన కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఏ మొహం పెట్టుకుని ఈసారి తెలంగాణకు ప ర్యటనకు వస్తారని ఆయన నిలదీ శారు బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తె లంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత రెం డు నెలలుగా రాష్ట్రంలో బీసీలు పో రాడుతున్నారు, ఇక ఢిల్లీ ప్రభుత్వంతో తేల్చుకోవడానికి డిసెంబర్ 8 9 ఢిల్లీలో పార్లమెంటు వేదికగా పోరాటాని ప్రారంభిస్తామని, జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా బీసీల రథ యాత్ర నిర్వహించి, ఫిబ్రవరిలో లక్ష ల మందితో హైదరాబాద్ ను దిగ్బం ధిస్తామని ఆయన హెచ్చరించారు. టిఆర్ఎస్ నేతలు సిరికొండ మధు సూదనాచారి, వి శ్రీనివాస్ గౌడ్ లో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ఈ దే శంలో ఎవరు సాటి లేరని, నాటిని ఎవరూ కాంగ్రెస్ నుండి నేటి రాహు ల్ కాంగ్రెస్ వరకు బీసీలకు ద్రోహం చేశారని, కుక్క తోక వంకర అన్న చందంగా బీసీ రిజర్వేషన్ల విష యంలో కాంగ్రెస్ బుద్ధి మారలేదని వారు తీవ్రంగా ధ్వజమెత్తారు. కాం గ్రెస్ బిజెపిలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, బీసీల పట్ల ఏమాత్రం వారికి చిత్తశుద్ధి ఉన్న ఈ శీతాకాల పార్ల మెంట్ సమావేశాలలో బీసీ రిజర్వే షన్ల పెంపు కోసం రాజ్యాంగాన్ని స వరించి బీసీ రిజర్వేషన్లకు రాజ్యాం గ బద్ధత కల్పించాలని వరి డిమాం డ్ చేశారు. బీసీ జేఏసీ చేస్తున్న పో రాటానికి టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని వారు ప్ర కటించారు. కాగా ఈ మహాసభకు ఫోన్ ద్వారా పార్లమెంటు సభ్యులు ఈటల రా జేందర్ సందేశం అందించారు. బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి తన వంతుగా పూర్తి మద్దతు ఉంటుంద ని, బీసీలకు గ్రామపంచాయతీ ఎ న్నికల్లో జరిగిన మోసాన్ని బీసీలు గ్ర హించి, ప్రస్తుతం జరిగే సర్పంచ్ ఎ న్నికలలో జనరల్ స్థానాలను కూడా బీసీలు బరిలో ఉండి గెలిపించుకొని బీసీల రాజకీయ ఐక్యతను చాటా లని ఈటెల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సం ఘం జాతీయ అధ్యక్షులు తాటికొం డ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సం ఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యాం కురుమ, బిసి జేఏసీ కో చైర్మ న్ శేఖర్ సగర, జేఏసీ నేతలు బిటి మల్లయ్య, వీర స్వామి, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మని మంజరి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ గౌడ్, జి ల్లాల నరసింహ, ప్రొఫెసర్ సంఘని మల్లే శ్వర్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు, వడ్ల కొండ వేణుగోపాల్, దాసరి ఉ ష, డాక్టర్ రూపన రమేష్, మెట్టు బంగారం, జుర్రిగల శ్రీనివాస్, ఎక్కా ల దత్తు, నాగుల కనకయ్య, నల్ల సోమ మల్లయ్య, ఈగ శ్రీనివాస్ గౌడ్, తారకేశ్వరి, శివమ్మ, బీసీ జే ఏసీ కన్వీనర్ జాజుల లింగ గౌడ్, ఓయూ జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వా మి, రా పులకోల్ నరేష్ ప్రజాపతి, పాలకూరి కిరణ్, తదితరులు ప్రసం గించారు.





ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
1 డిసెంబర్
2025



# యువత శక్తి, సామర్థ్యాలే దేశానికి బలం

**పరిశోధనలు బుల్లెట్ స్పీడ్**
**ఏదైనా సాధించే సత్తా భారత్‌కి ఉంది**
**గత దశాబ్దంలో ఎన్నో అద్భుతాలు చేశారు**
**వికసిత్ భారత్ స్వప్నం సాకారం అవుతుంది**
**ప్రతీ ఒక్కరు స్వదేశీ ఉత్పత్తుల్ని ప్రోత్సహించాలి**
**వాటిని ప్రపంచ స్థాయికి చేర్చాలి**
**ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారత్ రికార్డు**
**కరీంనగర్ కళాకృతులు అద్భుతం**
**ప్రపంచ నేతలకు కానుకగా ఇచ్చాను**
**మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ ఉద్ఘాటన**



**న్యూఢిల్లీ:** తెలంగాణలోని కరీంనగర్లో స్థానికంగా తయారవుతున్న కళాకృతులు అద్భుతమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్ ప్రసంగంలో భాగంగా మాట్లాడుతూ ఇప్పుడు మరోసారి వోకల్ ఫర్ లోకల్ మంత్రాన్ని గుర్తు చేసుకుందాం. ఇటీవల జోహాన్నెస్బర్గరిగిన జీ-20 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ నాయకులకు అందించిన ప్రతి బహుమతి మన స్వదేశీ కళాకృతుల గుర్తింపు, మన కళాకారుల ప్రతిభ, మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి ఈ బహుమతులు ఎంపిక చేయబడ్డాయి. తెలంగాణలోని కరీంనగర్లో తయారైన సాంప్రదాయ కళాకృతులు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. అక్కడి ప్ర సిద్ధ సిల్వర్ ఫిలిగ్రీ వర్క్ (వెండి ఫిలిగ్రీ కళ), పూల ఆకృతులతో అలంకరించిన మెటల్ క్రాఫ్ట్ మన సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ కళలు చాలా బాహుళ్యం గా, మెలికలు, సూక్ష్మమైన ఆకృతులతో తయార వుతాయి. ఈ పనిని శతాబ్దాలుగా కరీంనగర్ కళాకారులు కొనసాగిసు న్నారు. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, స్వదేశీ ఉత్పత్తులకు గొప్ప బలం. జీ-20 సమ్మిట్లో ప్రపంచ నాయకులకు ఈ కరీంనగర్ కళాకృతులు బహుమతిగా అందించాను. పూల ఆకృతులతో అలంకరించిన వెండి అద్దాన్ని (సిల్వర్ మిర్రర్) ఇటలీ ప్రధాన మంత్రి గియోర్గియా మెలోనికి బహుమతిగా ఇచ్చాను. ఇది కరీంనగర్ సాంప్రదాయ మెటల్ క్రాఫ్ట్ను ప్రతిబింబిస్తుంది. కరీంనగర్లో తయారైన వెండి బుద్ధ ప్రతిమను జపాన్ ప్రధాన మంత్రి సనాయ్ తకాయిచికి బహుమతిగా అంద జేశాను. ఇది మన కళల సూక్ష్మత, మెలికలను చూపిస్తుం ది. ఇలాంటి బహుమతు లు దక్షిణాఫ్రికా నుంచి జపాన్ వరకు, కెనడా నుంచి ఆస్ట్రేలియా వరకు మన కళలు ప్రపంచాన్ని ఆకట్టుకుంటున్నాయని చూపిస్తున్నాయి. మన లక్ష్యం . ప్రపంచానికి మన కళలు, కళాకారుల ప్రతిభను పరిచయం చేయడం, వారికి అంతర్జాతీయ వేదిక అందించడం. వోకల్ ఫర్ లోకల్ మంత్రం ద్వారా మన స్వదేశీ ఉత్పత్తులు, కళలు ప్రపంచ మార్కెట్లో చేరాలని, మన కళాకారులు ఆర్థికంగా బలపడాలని నేను ఎల్లప్పుడూ పిలుపునిస్తున్నాను. కరీంనగర్ వంటి ప్రాంతాల కళలు మన దేశాని కి గర్వకారణం. మీరు కూడా ఈ కళలను ప్రోత్సహించండి, కొనండి, ప్రపంచానికి చాటండి అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

### మొదటి స్థానంలో జెన్-జెడ్

వారణాసిలో కాశీ-తమిళ్ సంగ మం, ఉత్తరాఖండ్ వింటర్ టూరి జంలో మన పురోగతి లాంటివ న్నీ మన దేశంలో భిన్నత్వాన్ని చూపిస్తా యి. మన యువత, ముఖ్యంగా జెన్-జెడ్ మొదటి స్థానంలో ఉంది. వారు ప్రపంచానికి కొత్త పరిష్కారా లు ఇస్తున్నారు. వారి అసమాన శక్తి. బలమైన సంకల్పం వికసిత భారత్ కు అతి పెద్ద బలం అని మోడీ తెలిపారు.

### క్రీడారంగానికి సూపర్ హిట్ నెల

క్రీడా రంగంలో కూడా భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. కొన్ని రోజుల క్రితం, 2030 కామన్వెల్త్ గేమ్స్ను భారత్ ఆతిథ్యమివ్వాలనే ప్రకటన వచ్చింది. ఇది మన దేశానికి, ప్రజలకు చెందిన విజయం. మహిళల ఒఈఈ వరల్డ్ కప్ విజయం. ప్రపంచకప్ విజయాలు మన క్రీడా చరిత్రలో గొప్ప అధ్యాయా లు. ఇటీవల ఐసీసీ వరల్డ్ కప్లో భారత మహిళల క్రికెట్ జట్టు విజయం కబడ్డీ సాధించింది. టోర్నమెంట్ అంతటా వారి అద్భుతమైన ప్రదర్శన ప్రతి భారతీయుడి హృదయాన్ని గెలుచుకుంది. గ్రేటర్ నోయిడాలో జరిగిన వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్లో మన బాక్సర్లు పతకాల పంట పండించారు. డెఫ్లింపిక్స్, వరల్డ్ బాక్సింగ్లో మన క్రీడాకారులు సాధించిన విజయాలు నవంబర్ నెలను మన క్రీడారంగానికి సూపర్ హిట్ నెలగా మార్చాయి. ఇవి ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తాయి అని ప్రధాని తెలిపారు.

### ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రికార్డు

వ్యవసాయ రంగం లో భారత్ చారిత్రక రికార్డు సృష్టించింది. 357 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలను మనం ఉత్పత్తి చేశాం. 10 సంవత్సరాల క్రితం కంటే 100 మిలియన్ టన్నులు ఎక్కువ. ఇది మన రైతుల కృషి, వ్యవసాయ శాఖ ప్రయత్నాల ఫలితం. మన రైతులు, మన వ్యవసాయ శాఖ మనల్ని గర్వపడేలా చేస్తున్నారు. అని మోడీ తెలిపారు.

### ఆత్మనిర్భర్ భారత్కు ఊతం

నవంబర్ నెలలో మన దేశం అనేక రంగాల్లో అద్భుతమైన పురోగతి సాధించింది. రక్షణ రంగంలో కూడా మనం ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో ముందుకు సాగుతు న్నాం. గత వారంలో, ముంబైలో భారత నావికాదళంలో ఐఎన్ఎస్ మహే చేరింది. హైదరాబాద్లో ప్రపంచంలోనే అతిపెద్ద ఎల్యేఏపీ ఇంజిన్ ఎమ్మార్వో సౌకర్యాన్ని నేను ప్రారంభిం చాను. ఇది మన ఆత్మనిర్భరతకు కొత్త ఊపు, కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది అని మోడీ చెప్పారు.

### వికసిత్ భారత్కు - యువత అతిపెద్ద బలం

స్పేస్ రంగంలో కూడా మన యువత గొప్ప ప్రదర్శన చేస్తోంది. కేవలం గత వారంలోనే, స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ మన స్పేస్ ఎకోసిస్టమ్కు కొత్త ఊరటనిచ్చింది. ఇది భారత్ కొత్త ఆలోచనలు, ఆవిష్కర ణలు, యువ శక్తికి ప్రతిబింబం. వికసిత భారత్కు మన యువత అతి పెద్ద బలం. మార్స్ లాంటి పరిస్థితుల్లో డ్రోన్లను ఎగరవేయ డానికి పూణేలోని ఒక యువ బృందం ప్రయత్నించింది. వారి ధైర్యం, స్ఫూర్తి మనందరినీ ప్రేరేపిస్తుంది. చంద్రయాన్-2తో కమ్యూనికేషన్ తెగిపోయిన రోజు, యావత్ దేశం కొంచెం నిరాశకు గురైంది. కానీ అదే రోజు, మన శాస్త్ర వేత్తలు చంద్రయాన్-3 విజయ కథ రాయడం మొదలుపెట్టారు. మన యువత నిబద్ధత, శాస్త్రవేత్తల అంకిత భావం మనల్ని ఎప్పుడూ ముందుకు నడిపిస్తాయి అని ప్రధాని అన్నారు.

# సోనియా, రాహుల్‌పై మరో కేసు

**నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త మలుపు**
**ఈడీ సమాచారంతో ఢిల్లీ ఈవోడబ్ల్యూ చర్యలు**
**ఎఫ్ఎఆర్‌లో అగ్రనేతలతో పాటు మరో నలుగురి పేర్లు**
**మనీలాండరింగ్, నేరపూరిత కుట్ర అభియోగాలు**
**రాజకీయ పక్షపాతం.. కేంద్రం ఆదేశాలతోనే కేసు..**
**తాజా పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం**



**న్యూఢిల్లీ:** నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కొతగా ఎఫ్ఎ ఆర్ నమోదయ్యింది. అక్టోబర్ 3న ఢిల్లీ పోలీసుల ఆర్థి విభాగం (ఈఓడబ్ల్యూ) నేరాల నమోదు చేసింది. ఇది మనీ లాండరింగ్ కేసులో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ఫలితాల ఆధారంగా దాఖలైంది. ఎఫ్ ఐఆర్ దాఖ లైన విషయం ఆది వారం వెలుగులోకి వచ్చింది.

### ఎఫ్ఎఆర్ పేర్కొన్న వారు:

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సామ్ పిట్రోడా (ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్), సుమన్ దుబే, డోటెక్స్ ప్రమోటర్ సునీల్ భండారి. సంస్థలు: అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్), యంగ్ ఇండియన్ (వైఐ), డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమి టెడ్ఐపీసీ సెక్షన్లు 120బీ (క్రిమినల్ కుట్ర), 403 (ఆస్తి అక్రమ స్వాధీనం), 406 (విశ్వాస భంగం), 420 (మోసం) కింద ఎఫ్ఆర్లో కేసు నమోదయ్యింది. ఈ మేరకు ఢిల్లీ పోలీసులకు ఈడీ ఫిర్యాదు చేసింది.

### కాంగ్రెస్ మండిపాటు

ఎఫ్ఎఆర్ దాఖలును రాజకీయపక్షపాతంగా, ద్వేషపూరితమైనదిగా కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఊఉను ప్రభు త్వ ఆదేశాల మేరకు ఈడీ చేసిన కుట్రగా విమర్శించిం ది. గతంలో ఏజేఎలు పునరుజ్జీవనం ఇవ్వడానికి మాత్ర మే ప్రయత్నించాం అని రాహుల్ గాంధీ వాదించారు. ఈ కేసును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని పార్టీ ప్రకటించింది.

### కేసు వివరాలు

ఈ కేసు 1938లో ప్రారంభమైన జాతీయ హెరా ల్డ్ వార్తాపత్రికకు సంబంధిం చినది. ఇది కాంగ్రెస్ పార్టీకి చెందిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) సంస్థ ద్వారా నడుస్తుంది. 2008 నాటికి ఈ సంస్థపై రూ. 90 కోట్ల కంటే AU ఎక్కువ రుణాలు పేరుకుపోయి, పత్రిక మూతపడింది. 2010లో D ఏజేఎల్ కు రూ. 90.21 కోట్ల రుణాన్ని TR కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. 2010లో యంగ్ ఇండియన్ ప్రైవే ట్ లిమిటెడ్ (వైఐ) అనే కొత్త సంస్థను స్థాపిం చారు. ఏఐలో 38 శాతం వాటా కలిగి ఉన్న సోనియా గాంధీ, రాహుల్ గాంధీలు మిగిలిన 76 శాతం వాటాను నియంత్రించారు. ఏజేఎల్ తీసుకున్న రుణంలో రూ. 50 లక్షలను వైఐ చెల్లించింది. ఆ తర్వాత అది ఏజేఎల్పై పూర్తి నియంత్రణ పొందిందనేది ఈడీ అభియోగం.రూ.50 లక్షలతో రూ.2,000 కోట్ల ఆస్తు ల అక్రమ స్వాధీనంఈడీ ప్రకారం, ఏజేఎల్కు చెందిన ఆస్తులు (ఢిల్లీ, ముంబై, లక్నో వంటి ప్రధాన ప్రాంతాల్లో భవనాలు, భూములు) మొత్తం విలువ రూ.2,000 కోట్లుగా ఉంది. ఈ ఆస్తులను కేవలం రూ.50 లక్షలకు వైఐ అక్రమంగా స్వాధీనం చేసుకుందని, ఇది మనీ లాండరింగ్, క్రిమినల్ కుట్ర, మోసం, విశ్వాస భంగం వంటి నేరాలకు సంబంధించి నదని ఈడీ ఆరోపించింది. వైఐకు రూ.కోటి చెల్లించిన కోల్కతాలోని డోటెక్స్ మర్చండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ (షెల్ కంపెనీగా పేర్కొనబడినది) ఈ లావాదేవీలకు సహాయం చేసిందని ఈడీ దర్యాప్తులో తేలింది.

# చనిపోయిన ప్రియుణ్ని పెళ్లాడిన ప్రియురాలు



**నాందేడ్:** ప్రేమకు కులం, మతం, దేశం వంటి హద్దులు లేవంటారు. కానీ, మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన ఓ ఘటన ప్రేమకు ఏకంగా చావు కూడా అడ్డంకి కాదని నిరూపించింది. తన ప్రియుడిని కుటుంబసభ్యులే దారుణంగా హత్య చేసినప్పటికీ ఆ 21 ఏళ్ల యువతి.. ప్రాణం పోయినా అతడే తన భర్త అంటూ మృతదేహాన్ని వివాహమాడింది. నవంబరు 27న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాందేడ్‌కు చెందిన ఆంచల్ మామిడ్వార్ తన సోదరుని స్నేహితుడైన సాక్షమ్ తాతే తో ప్రేమలో పడింది. ఇద్దరూ కలిసి బతకాలని కలలు కన్నారు. ఇరువురి కులాలు వేరు కావడంతో ఆంచల్ తండ్రి, ఇద్దరు సోదరులు ఈ బంధాన్ని వ్యతిరేకించారు. ఆంచల్ కుటుంబం నుంచి తీవ్ర బెదిరింపులు ఉన్నా, పెళ్లి చేసుకోవడానికి సిద్ధమయ్యారా ప్రేమికులు. వేరే కులం వాడి ని పెళ్లి చేసుకుంటే పరువుపోతుందని భావించిన ఆంచల్ కుటుంబ సభ్యులు.. సాక్షమ్‌ను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఆంచల్ తండ్రి గజానన్, ఇద్దరు సోదరులు సాహిల్, హిమేశ్ మరో ఇద్దరితో కలిసి సాక్షమ్‌పై దాడి చేశారు. తుపాకీతో కాల్పులు జరిపి.. ఆ త ర్వాత రాయితో మోది దారుణంగా హత్య చేశారు. విషయం తెలుసుకున్న ఆంచల్ గుండెలవిసేలా రోదించింది. గత నెల 28న సాయంత్రం అంత్యక్రియలకు ఏర్పాట్లు జరుగుతున్న సమయంలో సాక్షమ్ ఇంటికి చేరుకుంది. ప్రియుడిని చంపి తన తండ్రి, సోదరులు గెలిచామని భావిస్తున్నారని.. తన ప్రేమకు మర ణం లేదని లోకానికి చాటాలని భావించింది. చనిపోయినా, బతికున్నా అతడే తన భర్త అంటూ.. ప్రియుడి మృతదేహంపై పసుపు పూసి, తన నుదుటిపై సిందూరం దిద్దుకుని.. జీవితాంతం సాక్షమ్ భార్యగా అతని ఇంట్లోనే బతుకుతానని ప్రతిజ్ఞ చేసింది. తన తండ్రి, సోదరులను ఉరి తీయాలని ఆమె డిమాండ్ చేసింది.

# నేటి నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

**డిసెంబర్ 19 వరకు.. 15 రోజులపాటు భేటీలు**
**కేంద్రం ఎజెండాలో సంస్కరణలు.. సవరణ బిల్లులు**
**ఓటర్ల జాబితా సవరణపై పోరాటనికి విపక్షాలు రెడీ**
**లేబర్ కోడ్కు వ్యతిరేకంగా గళం వినిపించే అవకాశం**
**మరోసారి వాడీవేడీగా ఉభయసభల కార్యకలాపాలు**



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నేటి (సోమవారం) నుంచి ప్రారంభంకానున్నాయి. 19 వరకు కొనసాగుతాయి.. ఢిల్లీలో బాంబు పేలుడు, బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత మొదటిసా రిగా ఉ భయ సభలు సమావేశమ వుతున్నాయి. అలాగే రాజ్యసభ సభ చైర్మన్ గా తొలిసారి సీపీ రాధాకృష్ణన్ సభాధ్యక్షత వహించను న్నారు. మొత్తం 15 రోజులపా టు జరుగనున్న ఈ సమావేశాలు వాడివేడిగా కొనసాగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతన ఆదివారం పార్లమెంట్లో అఖిలపక్ష సమావేశం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘూవాల్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, ఎల్. మురుగన్, అనుప్రియ పటేల్ తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టీడీపీ), మిథున్ రెడ్డి (వైసీపీ), సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), బాలశౌరి (జనసేన), కమల్హాసన్, డెరాక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ, టీఆర్ బాలు, కళ్యాణ్ బెనర్జీ సహా మొత్తం 36 పార్టీల నుంచి 50 మంది నేతలు పాల్గొన్నారు.

### సభ సజావుగా సాగేందుకు సహకరించండి

పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు సహకరించా లని విపక్షాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. దాదాపు రెండున్నర గంటలపాటు సాగిన ఈ భేటీలో సభకు సహకరించా లని కేంద్రమంత్రి రాజ్నాథ్సింగ్ కోరారు. అయితే విపక్షాలు మాత్రం దేశంలోని తాజా పరిస్థితులు, సమస్యలను మరోసారి ఏకరువు పెట్టాయి. 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) పై సభలో చర్చకు పట్టుబట్టాయి. అలాగేజాతీయ భద్రతకు సంబంధించి ఢిల్లీ రెడ్ ఫోర్ట్ బాంబు బ్లాస్టు చర్చించాలని డిమాండ్ చేశాయి. అలాగే... పలు పార్టీలు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై మీటింగ్ కేంద్రం దృష్టికి తెచ్చాయి. కాగా రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రాయాలు ఉంటాయని సమావేశం అనంతరం కేంద్రమంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# దిత్వా మరణ మృదంగం



**చెన్నయ్:** తమిళనాడులో దిత్వా ప్రభావానికి ముగ్గురు మరణించారు. 56,000 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. రెవెన్యూ, విపత్తు నిర్వహణ మంత్రి కెకెఎస్ఆర్ రామచంద్రన్ ప్రకారం గోడ కూలిన వేర్వేరు ఘటనల్లో ట్యుటికోరిన్లో ఒకరు, తంజావూ రులో మరొకరు మరణించారు. మయిలదు తురైలో 20 ఏళ్ల యువకుడు విద్యుత్ షాక్తో మరణించాడు. 149 మంది జీవ జంతువులు (ఆవులు, ఇతర పశువు లు) చనిపోయాయి. 56,000 హెక్టార్లలో పంటలు (ప్రధా నంగా వరి) మునిగిపోయాయి, వీటిలో నాగపట్టినంలో 24,000 హెక్టార్లు, తిరువారూరులో 15,000 హెక్టార్లు, మయిలదుతురైలో 8,000 హెక్టార్లు ఉ న్నాయి. మొత్తం 234 ఇళ్లు దెబ్బతిన్నాయి. 38 రిలీఫ్ క్యాంపుల్లో 2,300 మందికి పైగా ప్రజలు ఆశ్రయం పొందారు. వీటిలో నాగపట్టినంలో 10, పుదుకోట్టైలో 9 క్యాంపులు ఉ న్నా యి. చెన్నై విమానాశ్రయంలో విమానాలు ఆలస్యమ య్యాయి, మెరీనా బీచ్ లో భారీ అలల ఎగసిపడు తున్నాయి. వేదారణ్యం, రామేశ్వరం, , కాసి కాసిమేడు ఫిషింగ్ హార్బర్లలో నీటమట్టం పెరిగింది. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) ప్రకారం ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరానికి 70-100 కి.మీ. దూరంలో తుపాను ఉంది. రాష్ట్రంలో రెడ్ అలర్ట్ జారీ చేసింది. సహాయక, పునరావా" ది చర్యల నిమిత్తం మొత్తం 38 డిసాస్టర్ రెస్పాన్స్ టీమ్లు (12 ఎన్డీఆర్ఎఫ్, 16 టీఎన్డీఆర్ఎఫ్, 10 ఇతర రాష్ట్రాల నుంచి 10 ఎన్డీఆర్ఎఫ్) సిద్ధంగా ఉన్నాయి. ప ణే, వడోదరాల నుంచి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను చెన్నైకి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఎయిర్లిఫ్ట్ చేసింది. శ్రీలంక నుంచి 177 మంది భారతీయులను ఐఏఎస్ సీ-17 విమానం చెన్నైకి తీసుకువచ్చింది.శ్రీలంకలో ఎమర్జెన్సీదిత్వా తుపాను దృష్ట్యా దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి (స్టేట్ ఆఫ్ పబ్లిక్ ఎమర్జెన్సీ)ని శ్రీలంక అధ్యక్షుడు అనురా కుమార దిసానాయకే ప్రకటించారు. తుపాను కారణంగా మొత్తం 153 మంది మరణించారు, మరో 191 మంది గల్లంతయ్యారు. విపత్తునకు గురైన శ్రీలంకకు మొదటగా భారతదేశం సహాయం అందించిం ది. ఆపరేషన్ సాగర్ బంధు పేరుతో సి-130జే విమానం ద్వారా 12 టన్నుల మానవతా సహాయాలను (ఆహారం, వస్త్రాలు, వైద్య పరికరాలు) కొలంబోకు పంపింది. భార త నేవీ యుద్ధనౌక ఇప్పటికే కొలంబోలో ఉండటంతో, అది తీసుకొని వచ్చిన నిత్యావ సరాలను బాధితులకు అందజేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మరణాల పట్ల ప్రధాని మోడీ సానుభూతి తెలిపారు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
1 డిసెంబర్
2025





# తొలి వన్డేలో భారత్‌కు ఉత్కంఠ విజయం



## కోహ్లీ శతక గర్జన
## రాణించిన రోహిత్, రాహుల్
## పోరాడి ఓడిన దక్షిణాఫ్రికా



రాంచీ : స్వదేశంలో దక్షిణాఫ్రికాకు టెస్టు సిరీస్‌ను అప్పగించిన భారత జట్టు.. వన్డేల్లో మాత్రం శుభారంభం చేసింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం రాంచీలో హోరాహోరీగా జరిగిన మొదటి వన్డేలో 17 పరుగుల తేడాతో సఫారీలను ఓడించి సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్.. 50 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 349 పరుగుల భారీ స్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' విరాట్ కోహ్లీ (120 బంతుల్లో 135, 11 ఫోర్లు, 7 సిక్సులు) వన్డేల్లో 52వ శతకంతో చెలరేగగా కెప్టెన్ కేఎల్ రాహుల్ (56 బంతుల్లో 60, 2 ఫోర్లు, 3 సిక్సులు), రోహిత్ శర్మ (51 బంతుల్లో 57, 5 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. టీమ్‌ఇండియా నిర్దేశించిన 350 పరుగుల భారీ ఛేదనలో సౌతాఫ్రికా.. 49.2 ఓవర్లలో 332 వద్దే ఆగిపోయింది. మాథ్యూ బ్రీట్జ్‌కే (80 బంతుల్లో 72, 8 ఫోర్లు, 1 సిక్స్), మార్కో యాన్సెన్ (39 బంతుల్లో 70, 2 ఫోర్లు, 3 సిక్సులు), కార్బిన్ బాష్ (51 బంతుల్లో 67, 5 ఫోర్లు, 4 సిక్సులు) పోరాడినా ఆ జట్టుకు పరాభవం తప్పలేదు. ఇరుజట్ల మధ్య రెండో వన్డే డిసెంబర్ 3న విశాఖపట్నంలో జరుగుతుంది.

**రోకో షో**

ఆస్ట్రేలియా పర్యటనలో తమ విలువను చాటుకున్న రోహిత్, కోహ్లీ.. స్వల్ప విరామం అనంతరం బరిలోకి దిగి ఆ ఫామ్‌ను కొనసాగించారు. గిల్ గైర్హాజరీలో ఓపెనర్‌గా స్థానం దక్కించుకున్న జైస్వాల్ (18) నిరాశపరిచినా రోకో ద్వయం మాత్రం మరోమారు తమదైన ఆటతో అలరించింది. తనకు అచ్చొచ్చిన రాంచీలో ఎదు-ర్కొన్న తొలి బంతినే బౌండరీకి తరలించి పరుగుల వేటను ఆరంభించిన కోహ్లీ ఇన్నింగ్స్ ఆసాంతం దూకుడుగా సాగింది. బర్గర్ 8వ ఓవర్లో 6,4తో కోహ్లీ తన ఉద్దేశాన్ని చెప్పకనే చెప్పగా.. బాష్



9వ ఓవర్లో రోహిత్ రెండు బౌండరీలు కొట్టాడు. ఈ ఇద్దరి జోరుతో 13.3 ఓవర్లకే భారత్ వంద పరుగుల మార్కును అందుకుంది. సుబ్రయెన్ 15వ ఓవర్లో రోహిత్ రెండు భారీ సిక్సర్లు బాదాడు. మరో ఎండ్‌లో కోహ్లీ.. బాష్ 18వ ఓవర్లో మిడ్‌వికెట్ మీదుగా బంతిని స్టాండ్స్‌లోకి పంపి అర్ధ శతకాన్ని పూర్తిచేశాడు. ఆ తర్వాతి ఓవర్లో రోహిత్.. తన వన్డే కెరీర్‌లో 60వ ఫిఫ్టీ సాధించాడు. కానీ యాన్సెన్ ఓవర్లో రోహిత్ ఎల్బీగా వెనుదిరగడంతో 136 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది.

**విరాట్ శతక హోరు**

రోహిత్ నిష్క్రమించినా కోహ్లీ దూకుడు తగ్గలేదు. మిడిలార్డర్‌లో రుతురాజ్ (8), వాషింగ్టన్ (13) నిరాశపరిచినా రాహుల్ అండతో కోహ్లీ.. రన్‌రేట్ పడిపోకుండా ఆడాడు. యాన్సెన్ ఓవర్లో బౌండరీతో శతకానికి చేరువైన విరాట్.. అతడే వేసిన 38వ ఓవర్లో థర్డ్ మ్యాన్ దిశగా బంతిని బౌండరీకకి తరలించి అంతర్జాతీయ కెరీర్‌లో 83వ శతకాన్ని నమోదుచేశాడు. సెంచరీ తర్వాత జోరు పెంచిన విరాట్.. సుబ్రయెన్ ఓవర్లో 4, 6, 6, 4 బాదాడు. దూకుడుగా ఆడే క్రమంలో అతడు ఔట్ అయినా రాహుల్, జడేజా (32) భారత్‌కు భారీస్కోరునందించారు.

**పోరాడిన సఫారీలు**

11/3. రికార్డు ఛేదనలో సఫారీల స్కోరిది. ఇదే స్థితి కొనసాగుంటే ఆ జట్టు కనీసం 150 పరుగుల మార్కునైనా అందుకుంటుందా? అనుకున్న దశ నుంచి సఫారీలు బలంగా పుంజుకున్నారు. ఆరంభంలో హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ టాపార్డర్‌ను దెబ్బతీశారు. మిడిలార్డర్‌లో బ్రీట్జ్‌కే, టోని డి జోర్జి (39) దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను గాడిలో పెట్టారు. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 66 రన్స్ జోడించింది. మిడిల్ ఓవర్లలో కుల్దీప్.. జోర్జిని ఔట్ చేసి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. బ్రెవిస్ (28 బంతుల్లో 37, 8 ఫోర్లు, 3 సిక్సులు) ధాటిగా ఆడినా ఎక్కువసేపు నిలువలేకపోయాడు. కానీ బ్రీట్జ్‌కే, యాన్సెన్ జోడీ 69 బంతుల్లోనే 97 రన్స్ జతచేయడంతో భారత శిబిరంలో ఆందోళన నెలకొంది. యాన్సెన్ ఎడాపెడా బాదేశాడు. అయితే కుల్దీప్.. 34వ ఓవర్లో ఈ ఇద్దర్నీ ఔట్ చేయడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. కానీ 8వ స్థానంలో వచ్చిన బాష్.. లోయరార్డర్ అండ ఆ జట్టును గెలిపించినంత పనిచేశాడు. ఓవర్లో 17 పరుగులు కావల్సి ఉండగా మ్యాచ్‌లో ఉత్కంఠ నెలకొంది. కానీ ప్రసిద్ధ్ వేసిన రెండో బంతికి అతడు రోహిత్‌కు క్యాచ్ ఇవ్వడంతో భారత విజయం ఖరారైంది.

**సంక్షిప్త స్కోర్లు**

భారత్: 50 ఓవర్లలో 349/8 (కోహ్లీ 135, రాహుల్ 60, బార్ట్‌మన్ 2/60, బర్గర్ 2/65)

దక్షిణాఫ్రికా: 49.2 ఓవర్లలో 332 (బ్రీట్జ్‌కే 72, యాన్సెన్ 70, కుల్దీప్ 4/68, రాణా 3/65)

**సిక్సర్ల రోహిత్ @1**


వన్డేల్లో రోహిత్ శర్మ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో 3 సిక్సర్లు కొట్టిన హిట్‌మ్యాన్.. 50 ఓవర్ల ఫార్మాట్‌లో అత్యధిక సిక్సర్లు (352) బాదిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. యాన్సెన్ వేసిన 20వ ఓవర్లో నాలుగో బంతిని లాంగ్ లెగ్ మీదుగా స్టాండ్స్‌లోకి తరలించి షాహిద్ అఫ్రిది (పాకిస్థాన్-351) రికార్డును అధిగమించాడు.

## అభిషేక్ రికార్డుల మోత.. పంజాబ్ ఘన విజయం



భారత టీ20 విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ (52 బంతుల్లో 148, 8 ఫోర్లు, 16 సిక్సర్లు) ఈ ఫార్మాట్‌లో మరోసారి ధనాధన్ సెంచరీతో రికార్డుల మోత మోగించాడు. సయ్యిద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఎలైట్ గ్రూప్ సీలో పంజాబ్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న అభిషేక్.. 12 బంతుల్లోనే ఫిఫ్టీ సాధించడమే గాక 32 బంతుల్లోనే సెంచరీ బాదాడు. తద్వారా టీ20 ఫార్మాట్‌లో మూడో వేగవంతమైన (గతంలో ఉర్విల్ పటేల్, అభిషేక్ 28 బంతుల్లోనే సెంచరీలు చేశారు) శతకం చేసిన బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు.

అభిషేక్ బాదుడుతో జింఖానా గ్రౌండ్స్‌లో బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ ఏకంగా 112 పరుగుల భారీ తేడాతో ఘనవిజయాన్ని అందుకుంది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్.. అభిషేక్, ప్రభ్‌సిమ్రన్ (70) బాదుడుతో 20 ఓవర్లలోనే 310/5 పరుగుల రికార్డు స్కోరు చేసింది. భారీ ఛేదనలో బెంగాల్.. నిర్ణీత ఓవర్లలో 198/9కే పరిమితమైంది.



## ఐపీఎల్‌కు రసెల్ వీడ్కోలు..

### కేకేఆర్ పవర్ కోచ్‌గా నియామకం

కోల్‌కతా : వెస్టిండీస్ దిగ్గజ ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్ తన సుదీర్ఘ ఐపీఎల్ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రాబోయే సీజన్‌కు ముందు కోల్‌కతా నైట్ రైడర్స్ అతడిని రిటైన్ చేసుకోకపోవడంతో ఈ విండీస్ విధ్వంసర ఆటగాడు వేలంలోకి వస్తాడని అంతా భావించినా రసెల్ మాత్రం తాను ఐపీఎల్ నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించి అందర్నీ ఆశ్చర్యానికి గురిచేశాడు. ఎక్స్ వేదికగా తన నిర్ణయాన్ని తెలిపిన అతడు.. ఆటగాడిగా గుడ్‌బై చెప్పినా కేకేఆర్‌తో తన అనుబంధం కొనసాగుతుందని తెలిపాడు. రాబోయే సీజన్‌లో అతడు కేకేఆర్ 'పవర్ కోచ్'గా సేవలందించనున్నాడు. 2012లో ఢిల్లీ డేర్ డెవిల్స్ (ప్రస్తుత ఢిల్లీ క్యాపిటల్స్)తో ఈ లీగ్ ప్రయాణాన్ని ఆరంభించిన రసెల్.. 2014 నుంచి వరుసగా 12 సీజన్ల పాటు కోల్‌కతాకు ప్రాతినిథ్యం వహించాడు. ఐపీఎల్‌లో 140 మ్యాచ్‌లు ఆడిన రసెల్.. 2,651 రన్స్ చేయడమే గాక బంతితో 123 వికెట్లు పడగొట్టి ఈ లీగ్ అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడిగా నిలిచాడు.



## రన్నరప్ భారత్..

### ఫైనల్‌లో బెల్జియం చేతిలో ఓటమి

ఇఫో (మలేషియా) : సుల్తాన్ అజ్లాన్ షా హాకీ కప్ టోర్నీలో భారత జట్టు రన్నరప్‌గా నిలిచింది. ఆదివారం ఇక్కడ జరిగిన ఫైనల్‌లో భారత్.. 0-1తో బెల్జియం చేతిలో అపజయం పాలై రెండో స్థానంతో టోర్నీని ముగించింది.

గత 15 ఏండ్లుగా ఈ టైటిల్ వేటలో ఉన్న భారత్.. ఆదివారం ముగిసిన టోర్నీ ఆసాంతం రాణించి ఫైనల్ చేరినా టైటిల్ పోరులో మాత్రం మరోసారి తడబడి మూల్యం చెల్లించుకుంది.

## త్రిసా-గాయత్రి జోడీదే టైటిల్..

### ఉమెన్స్ డబుల్స్‌లో పతకం ... ఫైనల్‌లో శ్రీకాంత్‌కు నిరాశ



లక్నో : సయ్యిద్ మోడీ ఇంటర్నేషనల్ సూపర్ 300 టోర్నీలో భారత మహిళల డబుల్స్ జోడీ త్రిసా జాలీ, గాయత్రి గోపీచంద్ టైటిల్‌ను నిలబెట్టుకున్నారు. డిఫెండింగ్ చాంపియన్‌గా ఈ టోర్నీ బరిలో నిలిచిన ఈ జోడీ.. ఆదివారం జరిగిన ఫైనల్స్‌లో 17-21, 21-13, 21-15తో కహెు ఒసావా, మై తనబె ద్వయాన్ని ఓడించింది. గంటా 16 నిమిషాల పాటు సాగిన ఈ పోరులో తొలి గేమ్‌ను కోల్పోయినప్పటికీ తర్వాత పుంజుకున్న భారత ద్వయం.. తర్వాత వరుసగా రెండు గేమ్స్‌లోనూ దూకుడుగా ఆడి ప్రత్యర్థిని చిత్తుచేసింది.కాగా సింగిల్స్ విభాగంలో భారత పతక ఆశలు మోసిన కిడాంబి శ్రీకాంత్.. ఫైనల్స్‌లో తడబడి రన్నరప్‌గా నిలిచాడు. మెన్స్ సింగిల్స్ టైటిల్ పోరులో శ్రీకాంత్.. 16-21, 21-8, 20-22తో ప్రపంచ 59వ ర్యాంకర్ జేసన్ గునావన్ (హాంకాంగ్) చేతిలో ఓడిపోయాడు. చివరిసారిగా 2017లో బీడబ్ల్యూఎఫ్ టైటిల్ గెలిచిన శ్రీకాంత్.. 8 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించాలని భావించిన ఫైనల్‌లో తడబడటంతో అతడికి మరోసారి నిరాశే మిగిలింది.



# అఖండ 2 టికెట్ 2లక్షలు.. అదీ అభిమాని ప్రేమంటే!

నటసింహం నందమూరి బాలకృష్ణ తదుపరి బిగ్ బ్రేక్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అఖండ 2 రాకకు ఇంకో ఐదు రోజులే సమయం ఉంది. ఈసారి పాన్ ఇండియాలో దుమ్ము రేపడం ఖాయమనే ధీమాతో ఉన్నారు బాలయ్య. హిందీ వోళ్లకు మనమేంటో తెలిసొచ్చింది బాసూ! అంటూ ప్రమోషన్స్ లో ఆయన చేసిన వ్యాఖ్యలను బట్టి కాన్ఫిడెన్స్ ఏ లెవల్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. సౌత్ తో పోలిస్తే పదింతలు అదనపు వసూళ్లకు ఆస్కారం ఉన్నది ఉత్తరాది మార్కెట్లోనే కాబట్టి బాలయ్య బాబు చాలా గట్టి ప్లాన్ తోనే అఖండ 2 ని ఉత్తరాదినా బరిలో దించుతున్నారని అర్థమవుతోంది. హిందూత్వ-సనాతన ధర్మం కాన్సెప్ట్ హిందీ బెల్ట్ లో గట్టిగానే కొడుతుందనే ధీమా బోయపాటిలో కూడా ఉంది. దానికి తగ్గట్టే ప్లానింగ్ సాగిపోతోందని సమాచారం. అఖండ 2 డిసెంబర్ 5న తెలుగు-హిందీ సహా అన్ని దక్షిణాది భాషలలో అత్యంత భారీగా విడుదల కానుంది. ఇప్పటికే సెన్సార్ పూర్తయింది. ఈ చిత్రానికి యుఏ సర్టిఫికేట్ లభించిందని మేకర్స్ ధృవీకరించారు. రన్‌టైమ్ దాదాపు 2 గంటల 25 నిమిషాలు. అయితే దీనిని అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అఖండ 2 మాస్ కి స్పెషల్ ట్రీట్ గా నిలుస్తుందని, క్లాస్ ఆడియెన్‌ని కూడా కుర్చీ అంచుకు జారేలా చేస్తుందని కూడా చిత్రబృందం చెబుతోంది. ఇది బాక్సాఫీస్ ఫిగర్స్ పై అంచనాలను పెంచుతోంది. ఈ సినిమాలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా, ఆది పినిశెట్టి విలన్‌గా కనిపిస్తారు. హర్షాలీ మల్హోత్రా, కబీర్ దుహాన్ సింగ్, పూర్ణ పాత్రలు అదనపు ఆకర్షణ కానున్నాయి. అయితే అఖండ 2ని పెద్ద తెరపై వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇండియన్ డయాస్పోరా ప్రజలు ఆసక్తిగా వేచి చూస్తున్నారు. బాలయ్య అఖండ తాండవాన్ని కనులారా సిల్వర్ స్క్రీన్ పై చూడాలనేదే అభిమానుల ఆత్రం. అసలు బాలయ్య అంటే చెవి కోసుకునే అభిమానులు ఎలా ఉంటారో ఈ జర్మనీకి చెందిన ఎన్నారై అభిమానిని చూస్తే అర్థమవుతుంది. అతడు అఖండ 2 కోసం చాలా కాలంగా ఆసక్తిగా వేచి చూస్తున్నారు. ఇప్పుడు అఖండ 2ని మొదటి రోజే వీక్షించేందుకు టికెట్ ని అక్షరాలా 2 లక్షలు పెట్టి కొనుగోలు చేసాడట. ఇది నిజంగా సర్ ప్రైజింగ్ టాస్క్. పది రోజులు ఆగితే రూ.300 లోపు ధరతో సినిమా చూడగలం. మొదటి పదిరోజులు థియేటర్లకు వెళ్లని సామాన్యుడిలా ఆలోచిస్తే అతడికి ఏకంగా 2లక్షలు మిగిలేది. కానీ బాలయ్య బాబుపై తన అన్ లిమిటెడ్ ప్రేమను చాటుకుంటూ పోటీపడి మరీ రూ. 2లక్షలకు టికెట్ కొనుక్కున్నాడు. అయితే అందరి అంచనాలకు తగ్గట్టు అఖండ 2 రికార్డులు బ్రేక్ చేస్తుందా లేదా? అన్నది వేచి చూడాలి.




# ‘స్పిరిట్’లో ఐటమ్ బాంబ్

రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్ అనగానే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మాస్, యాక్షన్, వయొలెన్స్.. ఇవే గుర్తొస్తాయి. కానీ ఈ సినిమాలో గ్లామర్ టచ్ కూడా గట్టిగానే ఉండబోతోందని తాజా సమాచారం. వంగా ప్లాన్ చేస్తున్న ఆ స్పెషల్ ఎలిమెంట్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. యాక్షన్ కు కాస్త విరామం ఇస్తూ, ఆడియన్స్ ను ఉ ర్రూతలూగించడానికి ఒక క్రేజీ ప్లాన్ వేశారు. పాన్ ఇండియా సినిమా అన్నాక ఒక స్పెషల్ సాంగ్ ఉండటం ఈ మధ్య కామన్ అయి-ుపోయింది. అదిరిపోయే బీట్స్, మాస్ స్టెప్పులు ఉ ంటేనే ఆడియన్స్ కు ఆ కిక్ వస్తుంది. ఇప్పుడు ‘స్పిరిట్’లో కూడా అలాంటి ఒక మాస్ నంబర్ ను ప్లాన్ చేశారట. దీనికోసం టాలీవుడ్ భామలను కాకుండా, బాలీవుడ్ నుంచి ఒక టాలెంటెడ్ అండ్ గ్లామరస్ బ్యూటీని రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం.. ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ బ్యూటీ హుమా ఖురేషిని సంప్రదించినట్లుతెలుస్తోంది. గ్లామర్ తో పాటు నటనలోనూ మంచి గుర్తింపు ఉన్న హుమా, ప్రభాస్ పక్కన చిందేస్తే ఆ జోష్ వేరే లెవెల్ లో ఉంటుంది. ఆమె కూడా ఈ భారీ ప్రాజెక్ట్ లో భాగం కావడానికి, ముఖ్యంగా ప్రభాస్ తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి సానుకూలంగా స్పందించిందని టాక్.

# ‘బంధు మిత్రుల’తో వెంకీ రాక.. త్రివిక్రమ్ మార్క్ టైటిల్ అదిరిందిగా!




టాలీవుడ్ లో కొన్ని కాంబినేషన్లకు ఉ ండే క్రేజ్ వేరు. హిట్లు, ఫ్లాపులకు అతీతంగా ఆ మ్యాజిక్ ను మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది. సరిగ్గా అలాంటి ఒక క్రేజీ కాంబో ఇప్పుడు సెట్ అయ్యింది. విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలిసి సినిమా చేస్తున్నారన్న వార్త బయటకు వచ్చినప్పటి నుంచి ఆడియన్స్ లో ఒకటే ఉత్సాహం. వీరిద్దరూ కలిస్తే స్క్రీన్ మీద నవ్వుల పువ్వులు పూయడం ఖాయం. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. గతంలో త్రివిక్రమ్ ‘నువ్వు నాకు నచ్చావ్’, ‘మల్లీశ్వరి’ సినిమాలకు రైటర్ గా వర్క్ చేసిన విషయం తెలిసిందే. అ సినిమాలు క్లాసిక్స్ గా నిలిచిపోయాయి. ఆ సినిమాల్లోని కామెడీని ఇప్పటికీ యూట్యూబ్ లో చూసి ఎంజాయ్ చేసేవాళ్ళు కోకొల్లలు. రచయితగా త్రివిక్రమ్ అందించిన ఆ మ్యాజిక్, ఇప్పుడు దర్శకుడిగా వెంకీతో రిపీట్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈసారి ఆడియన్స్ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా, ఒక అచ్చ తెలుగు టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల టాక్. లేటెస్ట్ గా వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ఈ సినిమాకు “బంధు మిత్రుల అభినందనలతో” అనే టైటిల్ ను ఫిక్స్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. వినడానికే చాలా ఆహ్లాదకరంగా, పెళ్లి పత్రిక మీద రాతలా ఉన్న ఈ టైటిల్.. సినిమా జానర్ ఏంటో క్లియర్ గా చెప్పేస్తోంది. ఇది పక్కా త్రివిక్రమ్ మార్క్ టైటిల్ అని ఫ్యాన్స్ ఫిక్స్ అయిపోతున్నారు. గతంలో ‘అ..ఆ’, ‘అరవింద సమేత’ వంటి స్వచ్ఛమైన తెలుగు పేర్లు పెట్టడం గురూజీ స్టైల్. ఈ టైటిల్ చూస్తుంటే ఇదొక పర్ఫెక్ట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని అర్థమవుతోంది. వెంకటేష్ కు ఇలాంటి కుటుంబ కథా చిత్రాలు వెన్నతో పెట్టిన విద్య. “బంధు మిత్రుల అభినందనలతో” అనే పేరులో ఉన్న పాజిటివ్ వైబ్, ఫ్యామిలీ ఆడియన్స్ ను థియేటర్లకు రప్పించడానికి పెద్ద ఎసెట్ అవుతుంది. యాక్షన్ హడావిడి కాకుండా, మనసును హత్తుకునే కథతో వీరు రాబోతున్నారని స్పష్టమవుతోంది. ఈ భారీ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ హారికా హాసిని క్రియేషన్స్ నిర్మిస్తోంది. బడ్జెట్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, భారీ తారాగణంతో ఈ సినిమాను తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నారు. త్రివిక్రమ్ పంచ్ డైలాగులు, వెంకటేష్ కామెడీ టైమింగ్ మళ్ళీ సిల్వర్ స్క్రీన్ పై చూడబోతున్నామనే ఆలోచనే ప్రేక్షకులకు కిక్ ఇస్తోంది. మొత్తానికి టైటిల్ తోనే సగం విజయం సాధించేశారు. అధికారిక ప్రకటన రాకపోయినా, ఈ టైటిల్ మాత్రం నెట్టింట వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే ఖరారైతే, రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద వెంకీ మామ వింటేజ్ మ్యాజిక్ చూడటం ఖాయం.



# నిజ జీవిత పాత్రలో తమన్నా ట్రబుల్స్

నిజ జీవిత పాత్రల్లో నటించాలంటే చాలా సవాళ్లను ఎదుర్కోవాలి. నిజ కథలు, నిజ జీవిత పాత్రలకు ప్రత్యేకించి అభిమానులు ఉంటారు. వారిని సంతృప్తి పరిచేలా తారలు నటించి మెప్పించాల్సి ఉంటుంది. దానికోసం చాలా కసరత్తు చేయాలి. అయితే ఇప్పుడు నిజ జీవిత పాత్రలో నటించేందుకు సిద్ధమవుతున్న తమన్నా తాను ఎలాంటి సవాల్ కి అయినా సిద్ధమేనని పేర్కొంది. గల్లీబోయ్ ఫేం సిద్ధాంత్ చతుర్వేది ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాకు అభిజీత్ దేశ్ పాండే దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ సినీ నటుడు వి శాంతారామ్ జీవతకథతో ఇది తెరకెక్కుతోంది. ఈ చిత్రానికి %-%చిత్రపతి వి శాంతారామ్%-% అని పేరు పెట్టారు. ఇందులో ప్రతి ఫ్రేమ్ లో తమన్నా తనను తాను నిరూపించుకోవడానికి ఆస్కారం ఉంది. సిద్ధాంత్- తమన్నా ఇద్దరూ నిజ జీవిత పాత్రలలో కనిపిస్తారు. తమన్నా పాత్ర కథనాన్ని నడిపించే కీలకమైన పాత్ర. ఇది నిజంగా సవాలుతో కూడుకున్న పాత్ర. ప్రేక్షకులు ఆమెను కొత్త కోణంలో చూడగలుగుతారు కాబట్టి తమన్నా కూడా ఉ త్సాహంగా ఉన్నారని తెలుస్తోంది. ఈ చిత్రం మరాఠా, హిందీలోను రూపొందనుంది. అభిజీత్ గతంలో డాక్టర్ కాశీనాథ్ ఘనేకర్ (2018) అనే బయోపిక్ ని రూపొందించారు. చిరస్మరణీయమైన మరాఠీ చిత్రం %-%నటసామ్రాట్%-% (2016)కి అతడు దర్శకుడు. టేబుల్ నెం 21 (2013), వజీర్ (2016), బ్రీత్ (2018) వంటి హిందీ సినిమాలకు అతడు రచయితగా పని చేసారు.

భారతీయ చిత్ర పరిశ్రమకు వి. శాంతారామ్ అందించిన సేవలు అపారమైనవి. ఈ చిత్రంతో యువతరం దాని గురించి నేర్చుకుంటుందని దర్శకనిర్మాతలు భావిస్తున్నారు. కొల్హాపూర్‌లో కడు పేదరికంలో జన్మించిన ఈ వ్యక్తి, పూణేలోని బాబూరావు పెయింటర్ వద్ద పని చేస్తూ, ఫిలింమేకింగ్ లో మెళకువలు నేర్చుకున్నాడు. అటుపై జనక్ జనక్ జనక్ పాల్ బాజ్ (1955), దో ఆంఖేన్ బరా హాత్ (1957) వంటి చిత్రాలతో హిందీ చిత్ర పరిశ్రమలో మరపురాని ముద్రను వేసాడు. ఈ చిత్రం ప్రేక్షకులకు ఆయన ఒక ట్రెండ్‌సెట్టర్ ఎలా అయ్యాడో చెబుతుంది. ఈ బయోపిక్ జ్ఞానోదయం కలగజేయడంలోనే కాదు.. ఎంతో వినోదాత్మకంగా, నాటకీయంగాను ఉంటుందని చెబుతున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986